
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
నంద్యాల
జిల్లా వార్తలు 7
ఆదివారం 13 ఏప్రిల్ 2025

ఇంటర్‌లో ఉత్తీర్ణత 60%



- ప్రభుత్వ కళాశాలల్లో పెరిగిన ఉత్తీర్ణత
- ప్రథమ ఇంటర్‌లో 69 శాతం
- ద్వితీయ ఇంటర్‌లో 79 శాతం
- ప్రైవేట్ పాఠశాలకు పోటీగా నిలిచిన ప్రభుత్వ కళాశాలలు

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా ఫలితాలు శనివారం వెలువడ్డాయి. జిల్లాలో 13,828 మంది విద్యార్థుల మొదటి సంవత్సరం పరీక్షలు రాయగా 8,288 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 60శాతం ఫలితాలను సాధించి రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 10,665 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 8,374 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 79శాతంతో రాష్ట్రంలో 18వ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతి యేటా వెనుకంజలో ఉన్న ప్రభుత్వ కళాశాలలు నేడు సరాసరి ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించాయి. రాష్ట్రస్థాయిలో ఫలితాలు కొంత నిరుత్సాహంగా ఉన్నా జిల్లాలో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరుచుకోవడం విశేషం.

ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు

జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలో మొదటి సంవత్సరం 2441 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1161 మంది ఉత్తీర్ణులై 46.56శాతం ఫలితాలను సాధించారు. అందులో గోస్పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 89.43 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులై మొదటి స్థానంలో నిలిచారు. పాములపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 81.25 శాతం సాధించి ద్వితీయస్థానం పొందారు. పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 76.84శాతం దక్కించుకొని 3వస్థానంలో ఉన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో జిల్లా ప్రభుత్వ కళాశాలల్లో 1,518 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1,143మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 75శాతం ఫలితాలను సాధించారు. అందులో గోస్పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల 100శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. పాములపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల 91.94 శాతం ఉత్తీర్ణత సాధించి 2వ స్థానంలో నిలిచింది. అలాగే పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల 92.68 శాతాన్ని సాధించి 3వ స్థానంలో ఉంది.



వైష్ణవి, ఎంపీసీ (461/470) | సీమ, బైపీసీ (429/460) | వెన్నెల, ఎంపీసీ (976/1000) | దేవరాజు, సీఈసీ (914/1000)

ప్రైవేట్ కళాశాలల్లో ఫలితాలు

జిల్లాలోని 45 జనరల్ ప్రైవేట్ కళాశాలల్లో మొదటి సంవత్సరం 8,224 మంది విద్యార్థులకు గాను 4901 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 49.01 శాతం ఫలితాన్ని పొందారు. డోన్ శ్రీ సుధా జూనియర్ కళాశాల 95శాతం ఉత్తీర్ణత సాధించింది. నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల 91.9 శాతం ఉత్తీర్ణత సాధించి రెండో స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 7015 మంది విద్యార్థులకుగాను 5406 మంది ఉత్తీర్ణులై 77శాతం ఫలితాలను సాధించారు. అందులో డోన్ శ్రీ సుధా జూనియర్ కళాశాల 98శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల 94.52 శాతం సాధించి ద్వితీయస్థానంలో ఉన్నారు.

బీసీ వెల్ఫేర్ కళాశాలల్లో

జిల్లాలో 3 బీసీ వెల్ఫేర్ కళాశాలలు ఉండగా మొదటి సంవత్సరంలో 244 మంది విద్యార్థులకు గాను 229 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 93.8 శాతాన్ని కైవసం చేసుకున్నారు. అందులో నెరవాడ బాలికల కళాశాల 97శాతం, బేతంచర్ల బాలుర కళాశాల 95.52 శాతం, డోన్ బాలికల కళాశాల 86.5 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అలాగే ద్వితీయ సంవత్సరంలో 166 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 158 మంది ఉత్తీర్ణులయ్యారు. పాణ్యం మండలం నెరవాడ బీసీ వెల్ఫేర్ కళాశాల 100శాతం, బేతంచర్ల బీసీ వెల్ఫేర్ కళాశాల 96.88 శాతం, డోన్ బీసీ వెల్ఫేర్ కళాశాల 68శాతం ఫలితాలను రాబట్టాయి.

సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో

జిల్లాలో 6 సోషల్ వెల్ఫేర్ కళాశాలలు ఉండగా మొదటి సంవత్సరం 394 మంది విద్యార్థులకు గాను 360 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 91శాతం ఫలితాలను సాధించారు. అందులో పగిడ్యాల మండలం లక్ష్మాపురం కళాశాల 97.06శాతం, ఆళ్లగడ్డ 94.55 శాతం, డోన్ బాలికల కళాశాల 85,50 శాతంతో వరుసగా మూడుస్థానాల్లో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో 348 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 338 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 97శాతం ఫలితాలను రాబట్టారు. అందులో పగిడ్యాల మండలం లక్ష్మాపురం కళాశాల 98.55 స్థానంతో మొదటిస్థానం, ఆళ్లగడ్డ బాలికల కళాశాల 97.83 శాతంతో ద్వితీయస్థానం, డోన్ ఉడుములపాడు బాలికల కళాశాల 97.01 శాతంతో తృతీయ స్థానం సాధించాయి.

ఒకేషనల్ కళాశాలల్లో..

జిల్లాలోని 9 ఒకేషనల్ కళాశాలల్లో మొదటి సంవత్సరం 566 మంది విద్యార్థులు హాజరుకాగా 378 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 66.78శాతం సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం 362 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 329 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 90.88 శాతం పొందారు.



ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలల్లో

జిల్లాలోని 3 ట్రైబెల్ వెల్ఫేర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం పాణ్యం మండలం బలపనూరు కళాశాల 98.56 శాతంతో మొదటిస్థానం, శ్రీశైలం కళాశాల 93శాతం, సున్నిపెంట కళాశాల 69.62 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో శ్రీశైలం కళాశాల 100శాతం ఉత్తీర్ణతతో మొదటిస్థానం, బలపనూరు కళాశాల 97శాతంతో ద్వితీయ స్థానం, సున్నిపెంట కళాశాల విద్యార్థులు 92శాతంతో మూడో స్థానంలో నిలిచారు.

సప్లిమెంటరీ షెడ్యూల్ విడుదల



నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను శనివారం విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఐఈవో సునీత మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆదివారం నుంచి 22 వతేదీ వరకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఈనెల 15వతేదీ నుంచి 22 వతేదీ వరకు రీ వెరిఫికేషన్‌కు రూ.1300, రీ కౌంటింగ్‌కు రూ.260, సప్లిమెంటరీ పరీక్ష ఫీజు రూ.600 చెల్లించాలని తెలియజేశారు. సప్లిమెంటరీ విద్యార్థులకు మే 12వతేదీ 20వ తేదీ వరకు ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ అయిన వారికి కూడా మే 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ఉంటాయని వివరించారు.

ఫలితాల్లో బాలికలదే హవా..

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో నంద్యాల జిల్లాలో బాలికల హవా కొనసాగింది. ప్రథమ సంవత్సరం 13,828 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8,288 మంది ఉత్తీర్ణులు అయ్యారు. కాగా అందులో 6,368 మంది బాలురుల్లో 3,276 మంది ఉత్తీర్ణులై 51శాతం ఫలితాలను సాధించారు. 7,460 మంది బాలికల్లో 5,012 మంది ఉత్తీర్ణులై 67 శాతం ఫలితాన్ని సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 10,665 మంది పరీక్షలు రాయగా 8,374 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో 4,770 మంది బాలురల్లో 3,470 మంది ఉత్తీర్ణులై 73 శాతంతో, 5,895 మంది బాలికలు పరీక్షలు రాయగా 4,904 మంది ఉత్తీర్ణులై 83శాతం ఫలితాన్ని పొందారు.

ప్రభుత్వ కళాశాలల్లో టాపర్లు వీరే...



అఫ్రీన్	షైనా పర్వీన్	సుచిత్ర	పర్వీన్
సీఈసీ ఫస్టియర్	హెచ్ఈసీ ఫస్టియర్	సీఈసీ సెకండియర్	హెచ్ఈసీ (ఉర్దూ) సెకండియర్
(447/500)	(480/500)	(914/1000)	(914/1000)



తహసీన్ హెచ్‌ఎంసీ (ఉర్దూ) (397/500) | షేక్ తబసుమ్ హెచ్‌ఎంసీ (ఉర్దూ) (876/1000)

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ స్థాయిలో మార్కులు పొంది జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరంలో బనగానపల్లె ప్రభుత్వ కళాశాలకు చెందిన వైష్ణవి ఎంపీసీ విభాగంలో వైష్ణవి 470 మార్కులకు 461 మార్కులు, బైపీసీలో గోస్పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎస్‌పి సీమ 460కి 429 మార్కులు సాధించారు. సీఈసీలో బనగానపల్లె ప్రభుత్వ కళాశాలకు చెందిన అఫ్రీన్ 500కు 447 సాధించారు. హెచ్ఈసీలో బనగానపల్లె ప్రభుత్వ కళాశాలకు చెందిన షైనా పర్వీన్ 500కు480 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ ఇంటర్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని వెన్నెల 1000కి 976 మార్కులు సాధించారు. బైపీసీలో నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన దేవరాజు 1000కి 968 మార్కులు సాధించాడు. సీఈసీలో అవుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సుచిత్ర 1000కి 914 మార్కులు సాధించారు. హెచ్ఈసీ ఉర్దూ మీడియంలో ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలకు చెందిన ఫర్హీన్ 1000కి 914 మార్కులు సాధించారు. హెచ్ఎంసీలో నంద్యాల ఉర్దూ కళాశాలకు చెందిన తహసీన్ 500 మార్కులకు 397 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఉర్దూ ప్రభుత్వ కళాశాలకు చెందిన షేక్ కేహెచ్ తబసుమ్ 1000కి 876 మార్కులు సాధించారు.



నందిని	సంకీర్తన	తేజ	బేతంచర్ల
ఎంపీహెచ్‌డబ్ల్యూ	ఎంపీహెచ్‌డబ్ల్యూ	ఒకేషనల్	చిన్న దస్తగిరమ్మ
(488/500)	(970/1000)	(956/1000)	(951/1000)

- ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో మొదటి సంవత్సరం కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన నందిని 500కు 488 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో కోవెలకుంట్ల ప్రభుత్వ కళాశాలకు చెందిన సంకీర్తన 1000కి 970 మార్కులు సాధించారు. ఓఏ గ్రూపులో నంద్యాల ప్రభుత్వ కళాశాలకు చెందిన తేజ 1000కి 956 మార్కులు సాధించారు.
- కేజీబీవీ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో 422 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 340 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో కేజీబీవీ మైనార్టీ కళాశాలకు చెందిన ఆఫ్రీన్ 500కు 484 మార్కులు, కేజీబీవీ బేతంచర్లకు చెందిన రాణి 468 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో చాగలమర్రి కేజీబీవీకి చెందిన చిన్న దస్తగిరమ్మ 951 మార్కులు సాధించారు

మెరుగైన వైద్య సేవలు అందిస్తాం




- అందరూ ఆరోగ్యసేవలపై సంతృప్తి చెందాలి
- పీపీపీ కింద ఆదోని మెడికల్ కాలేజీ
- ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల
- డీఎంఈ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తామని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. డీవీఎస్ఎల్ నరసింహం అన్నారు. శనివారం కర్నూలుకు వచ్చిన ఆయన కర్నూలు మెడికల్ కాలేజీ ఆవరణంలోని కాన్ఫరెన్స్ హాల్లో హెచ్‌వోడీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరోగ్య సేవల పట్ల ప్రజలందరూ సంతృప్తి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న ఆదోని, పులివెందుల, మదనపల్లె, మార్కాపురం మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. రాష్ట్రంలోని 17 టీచింగ్ హాస్పిటల్స్‌లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. ఓపీడీ బ్లాక్ విషయం వైద్యఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. క్రైం కేసుల్లో పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేస్తున్నారని, బయటి సమాజానికి ఇది మాత్రమే కనిపిస్తుందని, తెర వెనుక మాత్రం ఫోరెన్సిక్ వైద్యులే ఉన్నారన్నారు. చాలా కేసుల్లో డాక్టర్ల పోస్టుమార్టం నివేదికలు ఆధారంగా సాక్ష్యాలు లభిస్తాయని, అందుకే పోలీసులు, ఫోరెన్సిక్ వైద్యుల మధ్య బంధం నెలకొందన్నారు. ప్రిన్సిపాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.కే.చిట్టినరసమ్మ, డా.కే.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గతంలో పోలిస్తే ఫోరెన్సిక్ విభాగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. సీఎస్ కృష్ణప్రకాష్, రిటైర్డు ఫోరెన్సిక్ ప్రొ.డా. వీరనాగిరెడ్డి, ఏపీఏఎఫ్ఎంటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సుబ్బరావు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వైద్యులు పాల్గొన్నారు.

స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌లో పూర్తి స్థాయి సేవలు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరంలోని ప్రభుత్వ స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌లో పూర్తి స్థాయి సేవలను అందించనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం క్యాన్సర్ హాస్పిటల్‌ను ఆయన తనిఖీ చేశారు. రూ.36కోట్లతో ఏర్పాటు చేసిన లినియర్ యాక్సిలేటర్ మిషనర్ రూ.7 కోట్ల విలువైన సిటీ సిమిలేటర్ యంత్రాన్ని డీఎంఈ పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్లు, వార్డులను సందర్శించారు. అనంతరం ఈనెల 19వ తేదీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, సీఎస్ఆర్ఎంవో బీవీ రావు, స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రకాష్, సీఎస్ఆర్ఎంవో బి. హేమ నళిని, వైద్యులు పాల్గొన్నారు.

తుంగభద్ర తీరం
సాహిత్యం



స్నేహానికి నిర్వచనం 'పుస్తకం నా నేస్తం'

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గొప్ప వారి చరిత్రలను తిరగేస్తే...పుస్తకాలే వారి జీవితాలను ప్రభావం చేసినట్లు తెలుస్తుంది. ఎందరో మహనీయులు తమ జీవిత చరిత్రల్లో ఇదే తెలియజేశారు. ఒక మంచి పుస్తకం మనకు ఒక మంచి స్నేహితునిగా అండగా ఉంటుంది. స్నేహానికి పుస్తకం నిర్వచనం ఇస్తుంది. ఈ సత్యాన్ని చాటడానికి నవ్యాంధ్రప్రదేశ్ ఉత్తమ రచయిత పురస్కారం అందుకున్న డాక్టర్ బీవీ స్వరూప్ సిన్హా 'పుస్తకం నానేస్తం' కవితా సంకలనం తీసుకొచ్చారు. ఈ పుస్తకాన్ని సాహిత్య యోగి వియోగి (కోపల్లె విజయప్రసాద్)కి అంకితం చేశారు. ఈ కవితా సంకలనంలో పుస్తకం మహత్తర శక్తి, గ్రంథాలయాల ప్రాధాన్యత, పుస్తక పఠనం ఆవశ్యకత, మాతృభాషా పరిరక్షణ, ప్రపంచ శాంతి, మహిళా సాధికారత వంటి అనేక అంశాలపై కవితలు ఉన్నాయి. ఆధునిక యాంత్రిక జీవనంలో కొట్టుకుపోతూ, సాంఘిక మాధ్యమాలతో కాలయాపన చేస్తున్న వారికి హితబోధ చేస్తూ 'అక్షరార్చన చేస్తూ హృదయాలోచనలను విశాల పరచుకునే మంచి గుణాన్ని ప్రోది చేసే అక్షర భాండాగారమే పుస్తకం' అని వర్ణిస్తారు. 'జీవిత బాటను సుగమ మార్గం చేస్తూ నా చేయిపట్టి ముందుకు నడిపే నా జీవిత నేస్తం నా పుస్తకం' అంటూ, 'జీవితానికి దర్పణంగా చూపించేదైనా, నమ్మకాన్నిచ్చే నేస్తమైనా, మానవ మనుగడను సుగమం చేసే సౌరభమైనా, సమస్యను పరిష్కరించే ఆత్మబంధువైనా..అంది కేవలం పుస్తకమే అని అంటారు రచయిత. 'సరస్వతీ నిలయం గ్రంథాలయం, సద్గ్రంథాలకు నిలయం అచ్చ తెలుగులో పొత్తపు గుడి' అంటూ గ్రంథాలయాన్ని చక్కని తేట తెలుగు మటలతో పొత్తపు గుడిగా అభివర్ణించారు. 'గ్రంథ పఠనం మనసుతో మననం చేసే మౌనజ్ఞానార్చన' అంటూ బోధపరిచారు. ఏది న్యూ ఇయర్, నువ్వే ఓ కొత్త కవిత కావాలి, మనసున్న తల్లి శార్వరి, చైతన్య గీతం, రావమ్మా ఓ కోయిలమ్మ ఇలా కొన్ని కవితలు ఉగాదిని ఆహ్వానిస్తాయి. పాశ్చాత్య వెర్రిపోకడలను త్యజించి, అచ్చ తెలుగు ఆచార వ్యవహారాలను వంట బట్టించుకోవాలన్న సందేశాన్ని ఈ కవితల ద్వారా పాఠకులకు అందించారు. అంబేద్కర్ ఆశయాలను అపహాస్యం చేసే ధోరణిని నిరసిస్తూ 'భరతమాత కంట రక్తాశ్రువులు' అనే కవితలో 'గాయం నుంచి కారే రుధిరం కులం మతం ప్రాంతం బట్టి మార్చుకోదుగా, తన వర్ణం దేశం రాష్ట్రం జాతిని బట్టి మారిపోదుగా మనిషి ప్రాణం' అంటూ ఆలోచింపజేసేలా రాశారు. మానవతా స్ఫూర్తి మహిళ, అమ్మకోరిక, అమ్మరుణం తీర్చుకుందాం, మహిళను గౌరవించు, ఇదేనా మన స్వాతంత్ర్యం వంటి కవిల్లో మాతృస్వామ్యాన్ని గుర్తించి, గౌరవించాల్సిన నైతిక బాధ్యతను తెలియజేశారు. నాన్న గురించి చెబుతూ 'నువ్వు కోరకుండానే కరుణించే దైవం...నాన్నంటే నీ రెండో కంటిరెప్ప' అని అద్భుతంగా వర్ణించారు. 'నాన్నంటే ఒక కోట...కుటుంబానికి ఏకవ్యక్తి సైన్యం' అంటూ తండ్రి గొప్పదనాన్ని చాటిచెప్పారు.

విధ్వంసకర వాతావరణంలో, యుద్ధ బావుటాలు ఎగురవేస్తూ, అణుబాంబులు ప్రయోగిస్తున్న విషమ స్థితిని తన కవితల్లో ఎక్కు పెట్టారు. ఇలా ఈ కవితా సంపుటిలోని కవితలన్నీ సరళమైన శైలిలో, సొంపైన పదాల ఎంపికతో సాగే ఈ పుస్తకంలోని కవితలన్నీ వేటికవే ప్రత్యేకంగా నిలుస్తాయి. ప్రతి ఒక్కరూ చదవాల్సిన ఈ పుస్తకం అన్ని ప్రముఖ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులో ఉంది.



\- డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, కవయిత్రి, కర్నూలు

అమ్మతత్వం

పచ్చడి మెతుకులైనా
పంచభక్షాలే కదా...
తినిపించే చేయి
అమ్మదైనప్పుడు...!



చక్రాల మధ్య నలిగి
తీపిని పంచే చెరు
కులా...
కష్టాల్లో నలుగుతూనే
అమృతత్వాన్నే ఆమె
పంచింది...!

వేళకు అన్నీ సమకూర్చే అమ్మే
మా యింట్లో పెద్ద
గడియారం...
కాలంతో పోటీ పడుతూ
గంటల నిముషాల
ముళ్లను దాటుకొని
పరుగులు తీసే
సెకండ్ల ముల్లులా
ఆమె విశ్రాంతి ఎరుగదు...!

ఎడతెరపి లేని వానలో
చిల్లుపడ్డ గుడిసెలో
తడవకుండా నేను నిద్రపోయాను
ఆ రాత్రంతా...అమ్మ ఒడి
నాకు గొడుగై నిలిచింది...!

నేను ఏడ్చిన ప్రతిసారీ
ఆమె కళ్లు ఎందుకో వర్షిస్తాయి...
దోగాడే వయసు నుంచి
నడయాడే దాకా
అన్నీ ఆమై నా వెంట నిలిచింది...!

అమ్మ ఇప్పుడింట్లో లేదు...
ఇంటి గూటిలో భద్రంగా దాచుకున్న
ఒక భగవద్గీత, ఒక బైబిల్, ఒక ఖురాన్
వాటి పక్కనే ఫ్రేముకట్టిన
పటంలో నవ్వుతున్న అమ్మ...!
ఆమె జ్ఞాపకాలు
నన్ను పలుకరిస్తుంటాయి...
నా జీవితానికి అమ్మతత్వం
బోధిస్తుంటాయి..!!



\- ఎ. నాగాంజనేయులు, కర్నూలు



కవితలకు ఆహ్వానం

'యువకలం' శీర్షికకు యువకవుల నుంచి 15 లైన్లకు మించకుండా కవితలను ఆహ్వానిస్తున్నాం. కవితలను పంపవలసిన చిరునామా... **'యువకలం' శీర్షిక, ఆంధ్రజ్యోతి (దినపత్రిక), ఇండస్ స్కూల్ పక్కన, గుత్తి రోడ్, పందిపాడు గ్రామం, కర్నూలు.**

మల్లన్న సేవలో ఏపీ చీఫ్ విప్

- ఘన స్వాగతం పలికిన ఆలయాధికారులు
- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకపూజలు



ఏపి ఛీప్ విప్ కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న ఈవో

శ్రీశైలం,ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ ఆంజనేయులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి రాజగోపురం వద్ద దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, వేదపండితులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయులు కుటుంబ సభ్యులతో శ్రీమల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం, భ్రమరాం బదేవికి కుంకుమార్చన, ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదండితులు, అర్చకులు వారిని ఆశీర్వదించారు. ఈవో ఎం.శ్రీనావాసరావు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.



కీర్తి కిరీటంలో కళారత్నం

- విభిన్న పాత్రల్లో రాణిస్తున్న రాజారత్నం
- 300లకు పైగా నాటక ప్రదర్శనలు
- సంక్షిప్త పాత్రల్లో తనదైన ముద్ర

గంభీరమైన పాత్రలో ఆయన ఇట్టే ఒదిగిపోతారు. బౌద్ధ భిక్షువు పాత్రలో లీనమైపోతారు. ఇక విశ్వామిత్ర గెటప్‌లో తనకు తానే సాటి. వీటికి తోడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాటకంలో తహసీల్దారుగా, గోసాయి వెంకన్నగా, ధర్మరాజు, పరశురాముడు, కర్ణుడు, అశ్వత్థామ ఇలా ఒక్కటేమిటో ఎన్నో.. ఎన్నెన్నో పాత్రలను అలవోకగా అలరించాడు. కర్నూలు టీజీవీ కళాక్షేత్రం కళా సౌరభంలో ఓ సభ్యుడిగా ఉంటూ తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను చాటుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మూడు వందలకు పైగా నాటక ప్రదర్శనలు చేసి, నేడు రాష్ట్రంలోని ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎమ్మిగనూరుకు చెందిన పి. రాజారత్నం వృత్తిరీత్యా మండల విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ పొందినా, కళాకారునిగా మాత్రం నేటికీ తనదైన ప్రతిభ చూపుతూ కర్నూలు కళామతల్లి కీర్తి ప్రతిష్టలను చాటిచెబుతున్నారు.

\-కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):

తొలిప్రయత్నంలోనే...



1975లో ఎమ్మిగనూరులో ఆనాటి వార్డెన్ ఆశీర్వాదం సహకారంతో ఒక నాటక సమాజంలో చేరారు. ఓంకారయ్యస్వామి హార్మోనిస్టుగా పద్యాలకు ఓనమాలు దిద్దారు. అలా తొలిసారిగా గయోపాఖ్యానం నాటకం వేశాము. 1982లో ఆనాటి మహామహులైన ఏవీ సుబ్బారావు కృష్ణునిగా, దివంగత మహా కళాకారిణి నాగమణి అర్జునుడు, తుర్లపాటి రాధాకృష్ణమూర్తి గయుడిగా, నారదునిగా నేను నటించాము. వారి స్ఫూర్తితో అశ్వత్థామ, గయోపాఖ్యానం, శ్రీకృష్ణ తులాభారం తదితర నాటకాలు ఆడుతూ, ఎమ్మిగనూరు కళాసమితికి అధ్యక్షుడిగా పదేళ్ల పనిచేశారు. అనంతరం స్వయంగా శ్రీనీలకంఠేశ్వర కళాసమితిని స్థాపించి, నాటకాల ప్రదర్శన, కళాకారులకు ప్రోత్సాహకాలు అందజేశారు.



పి. రాజారత్నంను సత్కరిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, విద్యావేత్త జి. పుల్లయ్య



రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ నుంచి జ్ఞాపిక స్వీకరిస్తూ

మలుపు తిప్పిన టీజీవీ కళాక్షేత్రం

2005లో సత్య హరిశ్చంద్ర నాటకంలో విశ్వామిత్రుని పాత్రకు మంచి గుర్తింపు లభించింది. అలాగే 2008లో కర్నూలు చేరుకొని అక్కడి లలిత కళాసమితి (ప్రస్తుత టీజీవీ కళాక్షేత్రం)లో సభ్యునిగా చేరి, నాటక ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. అదే ఏడాది నుంచి నంది నాటక పోటీలకు సిద్ధమయ్యారు. అదే రాజరత్నం జీవితాన్ని మలుపుతిప్పింది. లలిత కళా సమితి అధ్యక్షుడు, నాటక దర్శకుడు పత్తి ఓబులయ్య నిర్వహణలో వేసిన నంది నాటక పోటీల్లో అనేక బహుమతులు సాధించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాటకంలో గోసాయి వెంకన్న, తహసీల్దారు పాత్రలకు రాజారత్నంకు మంచి పేరు లభించింది. అలాగే శ్రీకృష్ణ రాయబారం నాటకంలో అశ్వత్థామ పాత్రకు రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. బభ్రువాహన విజయం, శ్రీకృష్ణాభిమన్యు (ధర్మరాజు పాత్ర), కర్ణార్జునీయం (పరశురాముని పాత్ర), ప్రమీలార్జున పరిణయం(ధర్మరాజు), శ్రీకృష్ణ కమలపాలిక (కర్ణపాత్ర), శ్రీకృష్ణ రాయబారం (అశ్వత్థామ)పాత్రల్లో నటించి మెప్పించారు.

బాల్యం.. విద్యా, ఉద్యోగ జీవితం

ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తొలిరోజుల్లో అప్పటి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా పనిచేసిన పి.ఎస్. సుందరం, జయమ్మలకు 1953 జూలై ఒకటిన పి.రాజారత్నం జన్మించారు. ఐదుగురు సంతానంలో ఆయన రెండో కుమారుడు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం స్వగ్రామం గూడూరు మండల కేంద్రంలోనే సాగింది. అక్కడే 1969లో నాటి హైస్కూల్ విద్య ఎస్ఎస్ఎల్‌సీ పూర్తి చేశారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల్లో 1970లో పీయూసీ, కర్నూలు ఉస్మానియా కళాశాల్లో 1974లో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం 1975-1976లలో బీఎడ్, 1983లో ఎంఏ నాగార్జున యూనివర్శిటీలో, అనంతరం అన్నామలై యూనివర్శిటీ నుంచీ ఎంఎడ్ చదివారు. 1973లో ఎమ్మిగనూరుకు చెందిన కదిరికోని గ్రేసమ్మతో వివాహం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అయిన ఆమె సహకారంతో నాటక రంగంలో ప్రోత్సాహం లభించింది. 1977 జనవరి 22న గోనెగండ్ల హైస్కూల్‌లో ఉపాధ్యాయునిగా ఉద్యోగం లభించింది. 2001లో మండల విద్యాశాఖ అధికారిగా అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పనిచేస్తూ, విద్యాభివృద్ధికి కృషిచేసి, ఎంఈఓగా 2012లో పదవీ విరమణ పొందారు.

వరించిన అవార్డులెన్నో...

2008లో రాష్ట్ర నాటకరంగ దినోత్సవం రోజున జిల్లా స్థాయి కందుకూరి పురస్కారం అందుకున్నారు. 2012లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో బభ్రువాహన విజయం నాటకానికి బంగారు నంది పురస్కారం లభించింది. 2013లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో శ్రీకృష్ణాభిమన్యుకు ద్వితీయ ఉత్తమ ప్రదర్శన పురస్కారం లభించింది. 2015లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో కర్ణార్జునీయంకు తామ్ర నంది పురస్కారం అందుకున్నారు. 2016లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో ప్రమీలార్జున పరిణయంలో ఉత్తమ ద్వితీయ ప్రదర్శన పురస్కారం అందుకున్నారు. 2017లో రాష్ట్ర నంది నాటక పోటీల్లో సైనా నరసింహారెడ్డికి ఉత్తమ ద్వితీయ ప్రదర్శన పురస్కారం. 2022లో ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్యలచే సత్కారం అందుకున్నారు. 2024లో తిరుపతి అభినయ ఆర్ట్స్ వారి ఉత్తమ జ్యూరీ పురస్కారం అందుకున్నారు.



రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా సత్కారం



కన్నుల పండుగగా కల్లుబావిలో సాగుతున్న రథోత్సవం

వైభవం.. అంజన్న రథోత్సవం

కల్లుబావిలో కిక్కిరిసిన భక్తులు

ఆదోని, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమిని పురస్కరించుకుని ఆదోని పట్టణంలోని కల్లుబావి కాలనీలోని మణికుప ఆంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున ఆంజనేయస్వామి విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు తీసుకొచ్చిన నైవేద్యాన్ని స్వామి వారికి సమర్పించారు. స్వామివారి సన్నిధికి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన వేలాదిమంది భక్తాదులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రతి ఏడాది అంపయ్య పౌర్ణమి రోజున ఆంజనేయస్వామి వార్షికోత్సవం ప్రధాన అర్చకులచే ఆధ్వర్యంలో కల్లుబావి పుల్రెడ్డి, పెద్దశివారెడ్డి, కంపాటి వీరారెడ్డి స్వగృహం నుంచి స్వామివారికి కుంభోత్సవం ద్వారా కల్లుబావి కాలనీ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా జై శ్రీరామ్, జై హనుమాన్ స్మరణతో మార్మోగింది. మణికూప ఆంజనేయస్వామి ప్రతిమకు మహా మంగళహారతి అనంతరం భక్తులచే ఘనంగా రథోత్సవం జరిపి, విచ్చేసిన వారికి స్వామి వారి దర్శనం కల్పించారు.



మణికూప ఆంజనేయస్వామి

మన నిర్మల నెంబర్ వన్..

- ఇంటర్ బైపీసీలో 966 మార్కులు
- అక్షరం వైపు నడిపించిన ఆంధ్రజ్యోతి
- కలెక్టర్ స్ఫూర్తినిచ్చారు.. ఐపీఎస్ కావడమే లక్ష్యం : నిర్మల



నిర్మలకు స్వీట్ తినిపిస్తున్న స్నేహితులు

ఆంధ్రజ్యోతి పాఠకులకు గుర్తుండే ఉంటుంది. రెండేళ్ల క్రితం నిర్మల అనే పదో తరగతి అమ్మాయి కథనం చదివే ఉంటారు. నిర్మల 10వ తరగతిలో పాఠశాల ఫస్ట్ వచ్చింది. పూట గడవడం కష్టంగా ఉన్న తల్లిదండ్రులు చదివించలేక పెళ్లి చేయాలనుకున్నారు. అప్పుడు 'ఆంధ్రజ్యోతి' జోక్యం చేసుకుంది. ఆ బాలిక గురించి ప్రచురించిన కథనం ఆమెను అక్షరం వైపు నడిపింది. ఆ తర్వాత అప్పటి కలెక్టర్ కొండంత అండగా నిలిచారు. ఆస్పరి కస్తూర్బా బాలికల విద్యాలయంలో చేర్పించారు. ఇప్పుడు నిర్మల ఇంటర్ ఫలితాల్లో జిల్లా నెంబరు వన్‌గా నిలిచింది.

ఆదోని రూరల్ ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి) : నిరుపేద కుటుంబంలో జన్మించి.. 2021-22లో 10వ తరగతిలో 537 మార్కులు సాధించి కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఏడాదిపాటు చదువుకు దూరమై కూలి పనులకెళ్లిన నిర్మల మళ్లీ చదువు కొనసాగించి ప్రస్తుతం ఇంటర్మీడియట్ బైపీసీ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన హనుమంతమ్మ, శీనప్పలకు నలుగురు కుమార్తెలు. ఇందులో చివరి కూతురు నిర్మల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది. 10వ తరగతిలో 537 మార్కులు సాధించింది. కుటుంబ పేదరికం వల్ల తల్లిదండ్రులు చదువు మాన్పించి పొలంబాట పట్టించారు. ఓ సందర్భంలో ఎంపీడీవో గీతావాణి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఇన్చ్ ఎస్.ఐ విజయలక్ష్మిలతో తాను చదువుకొని పోలీసు అధికారిని అవుతానని కన్నీరు పెట్టింది. తన తల్లిదండ్రులకు చెప్పి తన చదువు కొనసాగేలా చూడమని అర్థించింది. బాలిక బలీయమైన విద్యా ఆకాంక్షను గుర్తించిన ఆంధ్రజ్యోతి.. ప్లీజ్ మా అమ్మకు మీరైనా చెప్పండి.. అని జూన్ 29వ తేదీన ఓ కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన అప్పటి కలెక్టర్ సృజన సంబంధిత అధికారులతో నిర్మలను తీసుకొని సాయంత్రంలోగా తన వద్దకు రావాలని ఆదేశించారు. కలెక్టర్ సృజన బాలికను అభినందించి, నేను నీకు అండగా ఉంటాను, ఎంతవరకు చదివితే చదివిస్తానని, ఆర్థిక సహాయం చేయడంతోపాటు ఆస్పరి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బైపీసీలో చేర్పించారు. నిర్మల కలెక్టర్ ఆశయాలను నిజం చేస్తూ, శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000 మార్కులకు 966 మార్కులు సాధించింది. 26 కస్తూర్బా కాలేజీలలో 217మంది బైపీసీ విద్యార్థుల్లో అత్యధిక మార్కులు తెచ్చుకొని జిల్లాలో టాప్-1 స్థానంలో నిలిచింది. మున్ముందు కూడ ఇదే స్ఫూర్తితో విద్యలో కొనసాగాలని నిర్మలను ఇతర బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని కర్నూలు గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ (జిసిడిఓ) అధికారి మేరీ స్నేహలత తెలిపారు.


ప్లీజ్.. మా అమ్మకు మీరైనా చెప్పండి

ఆంధ్రజ్యోతిలో 2023 జూన్‌లో ప్రచురించిన కథనం



విద్యార్థిని నిర్మల

ఆంధ్రజ్యోతికి జీవితాంతం రుణపడి ఉంటా: నిర్మల

చదువుకోవాలని ఉన్నా, తల్లిదండ్రులు అడ్డుపడ్డారు.... నాకు బాల్య వివాహం చేయడానికి సిద్ధమయ్యారు. రోజు వారి కూలీగా పొలం పనులకు వెళ్లేదాన్ని. నా స్నేహితులు కాలేజీకి వెళ్తుంటే వారిలో నేను లేను అని కుమిలిపోయేదాన్ని. ఒకరోజు మా ఇంటి వద్ద సామాన్లు శుభ్రం చేస్తుండగా, మా ఇంటి వద్దకొచ్చిన ఎస్.ఐ, తహసీల్దార్, ఎంపీడీ ఓలను వేడుకున్నా నేను ఎలాగైనా చదువుకుంటా.. మా అమ్మ, నాన్నలను ఒప్పించండని ఏడ్చాను. వారు సరే అని వెళ్లిపోయారు. కానీ మరుసటిరోజు ఆంధ్రజ్యోతి ప్లీజ్ మా అమ్మకు మీరైనా చెప్పండని కథనం ఇది చూసిన కలెక్టర్ సృజన నన్ను చేరదీసి ధైర్యం తోపాటు నాకు స్ఫూర్తినిచ్చారు. ఈరోజు ఇంటర్మీడియట్‌లో జిల్లా నెంబరు వన్‌గా మార్కులు సాధించడం ఎంతో గర్వకారణం. ఆంధ్రజ్యోతి వలనే నేను అక్షరం వైపు నడిచాను. నా జీవితాంతం ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటాను. ఆంధ్రజ్యోతి నన్ను గుర్తించకలేకపోయి ఉంటే నా జీవితం వ్యర్థమయ్యేది.

కలెక్టర్ మేడం నమ్మకాన్ని వమ్ము చేయను

కలెక్టర్ సృజన మేడమ్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను... ఖచ్చితంగా ఐపీఎస్ సాధించి కలెక్టర్ మేడమ్‌కు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటా... ఐపీఎస్ అయి నేరాలు, బాల్య వివాహాలు, అవినీతిని నిర్మూలిస్తా. ఇంటర్మీడియట్‌లో నన్ను ఉపాధ్యాయులు తమ బిడ్డలా చూసుకున్నారు. ఏ రోజూ ఇబ్బందికి గురి చేయలేదు. హైద్రాబాదులో డిగ్రీ విత్ సివిల్ కాలేజీలో జాయిన్ అవుతా.

బోధనాసుపత్రుల్లో క్లినికల్ ఫోరెన్సిక్ మెడిసిన్

- డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం
- 6వ రాష్ట్ర ఫోరెన్సిక్ వైద్యుల సదస్సు ప్రారంభం



సావనీర్‌ను విడుదల చేస్తున్న డీఎంఈ నరసింహం, వైద్యులు, ఎస్పీ విక్రాంత్ పాటిల్


మాట్లాడుతూ డీఎంఈ

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో క్లినికల్ ఫోరెన్సిక్ మెడిసిన్ సేవలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం అన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీ న్యూలెక్చరర్ గ్యాలరీలో 6వ రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ వైద్యుల సదస్సును డీఎంఈ నరసింహం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, ఫోరెన్సిక్ మెడిసిన్ హెచ్‌వోడీ ఆర్గనైజింగ్ చైర్మన్ సాయి సుధీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.బ్రహ్మాజీ మాస్టర్, ఆర్గనైజింగ్ కోశాధికారి వైకేసీ రంగయ్య జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంఈ మాట్లాడుతూ ఫోరెన్సిక్ విభాగంలో మెడికో లీగల్ డాక్యుమెంటేషన్ చాలా ముఖ్యమైందన్నారు. మిగిలిన డిపార్టుమెంటు కంటే ప్రాధాన్యం కలిగి ఉంటుందన్నారు. క్లీనికల్ ఫోరెన్సిక్ మెడిసిన్‌ను ఓపీ విభాగంలో చేర్పించడానికి ప్రభుత్వానికి నివేదించామని, అనుమతి లభించిన తర్వాత సేవలు ప్రారంభిస్తామన్నారు

ఈ కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సీఎస్ కృష్ణప్రకాష్, రిటైర్డు ఫోరెన్సిక్ ప్రొఫెసర్ వీర నాగిరెడ్డి, ఏపీఏఎఫ్‌ఎంటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, వివిధ రాష్ట్రాల నుంచి వైద్యులు పాల్గొన్నారు.

రియల్ హీరోలు ఫోరెన్సిక్ వైద్యులే

- ఎస్పీ విక్రాంత్ పాటిల్



నేర పరిశోధనలో రియల్ హీరోలు ఫోరెన్సిక్ మెడిసిన్ వైద్యులేనని ఎస్పీ విక్రాంత్ పాటిల్ కొనియాడారు. రోడ్డు ప్రమాదాల కేసులు, వివాదాస్పద కేసుల విషయంలో వైద్యుల రిపోర్టుతోనే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. క్రైం కేసుల్లో పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేస్తున్నారని, బయటి సమాజానికి ఇది మాత్రమే కనిపిస్తుందని, తెర వెనుక మాత్రం ఫోరెన్సిక్ వైద్యులే ఉన్నారన్నారు. చాలా కేసుల్లో డాక్టర్ల పోస్టుమార్టం నివేదికల ఆధారంగా సాక్ష్యాలు లభిస్తాయని, అందుకే పోలీసులు ఫోరెన్సిక్ వైద్యుల మధ్య బంధం ఉందన్నారు.

‘తిరుమల’పై అసత్యాలు తగవు

- వైసీపీ నేత భూమనపై టీడీపీ నేతల ఆగ్రహం


మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): భూమన కరుణాకరరెడ్డి తిరుమలలోని గోశాలపై చేస్తున్న అసత్య ప్రచారాలు తగవని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్యమతస్థుడైన ఆయన టీటీడీ చైర్మన్ హోదాలో తిరుమలను అపవిత్రం చేశాడన్నారు. శనివారం కర్నూలులోని జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావు యాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ గతంలో చైర్మన్లుగా పనిచేసిన భూమన, వైవీ సుబ్బారెడ్డి పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారన్నారు. ఇప్పుడు అనారోగ్యంతో రెండు గోవులు చనిపోతే దానికి కారణం తెలుగుదేశం పార్టీ అంటూ తప్పుడు ప్రచారాలు చేయడం, నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలకు సిగ్గు లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, ఎల్లమ్మ దేవాలయం మాజీ చైర్మన్ బేతం కృష్ణుడు, హనుమంతరావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తులు


శేషవస్త్రంతో సత్కరిస్తున్న ఈవో ఎం శ్రీనివాసరావు

శ్రీశైలం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను శనివారం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ భార్గవ్ డి.కారియ, జస్టిస్ ఉమేష్ అమృతలాల్ త్రివేది దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తులకు ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వీరికి వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈవో స్వామివార్ల శేషవస్త్రం అందజేసి సన్మానించారు.

బైక్ ఢీ.. ఒకరి మృతి

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ-ఆదోని రహదారిలో రాత్రి 7.30 గంటలకు బైక్ ఢీ కొని ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన కురువ నవనయపాటి పని నిమ్మితం పత్తికొండకు వచ్చి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. చిన్నహుల్తి గ్రామ సమీపాన గుత్తి వద్ద పత్తికొండ పట్టణానికి చెందిన డీలర్ అంజనేయ కుమారుడు రమేష్ (42) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. చీకటిలో కనిపించక పోవడంతో బైక్ ఢీకొంది. దీంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ నడుపుతున్న నవయనపాటికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించినవారు క్షతగాత్రుడిని పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు రమేష్‌కు తల్లిదండ్రులు ఇద్దరు ఇదివరకే మృతి చెందారు. మృతునికి వివాహం కాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త వేధింపులతో ఆత్మహత్య


లక్ష్మి (ఫైల్)

దేవనకొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): భర్త వేధింపులు తాళలేక కె.వెంకటాపురం గ్రామానికి చెందిన వివాహిత లక్ష్మి(25) శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన మేరకు.. వెంకటాపురం గ్రామానికి చెందిన మనోహర్ (చంటి)కి ఆరేళ్ల క్రితం కర్నూలుకు చెందిన మాదులు, లలిత దంపతుల కుమార్తె లక్ష్మితో ప్రేమ వివాహం జరిగింది. అయితే సజావుగా సాగుతున్న కాపురంలో భార్యాభర్త మధ్య కలహాలు మొదలయ్యాయి. దీతో భర్త వేధింపులు తాళలేక లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలికి మూడేళ్లలోపు పాప, బాబు ఉన్నారు.

ఉరేసుకొని ఇంటర్ విద్యార్థి...


చిన్నమస్తాన్(ఫైల్)

బండిఆత్మకూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫస్టియర్ ఫెయిల్ కావడంతో విద్యార్థి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. వివరాలు.. బండిఆత్మకూర్‌కు చెందిన పెద్దమౌలాలి కుమారుడు చిన్నమస్తాన్ నంద్యాలలోని ఓ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదివాడు. శనివారం వెలువడిన ఫలితాల్లో ఫెయిల్ అయ్యాడు. మనస్తాపానికి గురైన విద్యార్థి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది మహిళ..

ఓర్వకల్లు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెంది ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మండలంలోని శకునాలలో శనివారం చోటుచేసుకున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన శీలం మాధవి(45) భర్త శీలం చిన్నరాజు తాగుడుకు బానిసయ్యాడు. కుటుంబాన్ని పట్టించుకునేవాడు కాదు. పలుమార్లు మద్యం మానమని మాధవి వారించినా భర్తలో మార్పు రాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొంది. స్థానికులు గమనించి భర్తకు సమాచారం ఇచ్చారు. అతడు హుటాహుటిన ఓర్వకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ మాధవి మృతిచెందింది. మృతురాలికి ముగ్గురు సంతానం. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వీఆర్వోలపై కేసు నమోదు

కోడుమూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలో పనిచేస్తున్న ముగ్గురు వీఆర్వోలపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు తెలిపారు. వివరాలు.. కోడుమూరుకు చెందిన హైమావతి అనే మహిళను ఒక పొలం విషయంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్వో నారాయణ, పరమేష్, వెంకట్రాముడు వేధింపులకు గురిచేశారు. అలాగే రూ.లక్ష లంచంగా వసూలు చేశారు. ఈవిషయం బయటకు చెప్పవద్దని ఆమెను బెదిరించారు. శనివారం హైమావతి ముగ్గురు వీఆర్వోల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి కేసులో 9 మంది అరెస్ట్

కర్నూలు క్రైం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో త్రీటౌన్ పోలీసులు 9 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ శేషయ్య తెలిపారు. సమాచారం మేరకు దాడులు నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న ఆదోనికి చెందిన సయ్యద్‌తో పాటు ఫిరోజ్, జానకీరాం, లోకేశ్, అనిల్, నవీన్, ఖాజా, శివ, పరశురాంను అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

భూమన ఆరోపణలు పచ్చి అబద్ధం

- గోవుల మృతిపై రాజకీయాలా..?
- గోశాలకు రండి వాస్తవాలు తేల్చుకుందాం
- లడ్డూను కల్తీ చేసిన వ్యక్తులు ఆరోపణలు చేయడం తగదు
- టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్


మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ గోశాలలో వందకు పైగా గోవులు మృతి చెందాయని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలు అని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని హుసేనాపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోశాలకు భూమన కరుణాకరరెడ్డి వస్తే వాస్తవాలను పరిశీలిస్తామని, ఎప్పుడు వచ్చేదీ ఆయన చెప్పాలని సవాల్ విసిరారు. టీటీడీని అప్రతిష్ట పాలు చేసేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను అయోమయంలో పడేవిధంగా మతాల మధ్య రెచ్చగొట్టేలా భూమన కరుణాకరరెడ్డి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. గోశాలకు వెళ్లి రికార్డులను చూసి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో కొన్ని గోవులు మరణించిన మాట వాస్తవమేనని, ప్రతి గోశాలలోనూ ఇలాంటివి సాధారణంగా జరుగుతుంటాయని అన్నారు. గోశాలకు వస్తే వాస్తవాలు తెలుతాయన్నారు. వైసీపీ హయాంలో లడ్డూను కల్తీ చేసిన వాళ్లు కూడా ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో రూ.1100 కోట్లు టీటీడీ నిధులను దారి మళ్లించలేదా అని నిలదీశారు. 2015లో గోపూజ, గోతులాభారంకు తాము నాందీ పలికితే.. ఆ ప్రాజెక్టును పక్కన పెట్టించింది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు కేవీ మధు, కాటినేని నారాయణ, వడ్డె నారాయణ, జయకృష్ణ, నాగరాజు, శేఖరప్ప, బజారు, వేణు, గువ్వ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ బీటీ నాయుడికి సన్మానం



కర్నూలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా నుంచి ఏపీ శాసనమండలి సభ్యుడి (ఎమ్మెల్సీ)గా రెండోసారి బాధ్యతలు చేపట్టిన బీటీ నాయుడును నేడు టీడీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం (నేడు) సన్మానించనున్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేస్తున్నారు. మంత్రులు టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి సహా కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు హాజరు కానున్నారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, యువనేత, మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అత్యంత సన్నిహితుడుగా ముద్ర వేసుకున్న బీటీ నాయుడికి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా రెండవ పర్యాయం అవకాశం ఇచ్చారు. ఈ నెల రెండో తేదిన శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు బీటీ నాయుడు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వాస్తవంగా 8వ తేదిన సన్మాన కార్యక్రమం నిర్వహించాల్సి ఉండింది. వివిధ కారణాలు వల్ల ఆదివారం నాటికి వాయిదా పడింది.

మద్యపానం నుంచి విముక్తి పొందండి

- ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు



మాట్లాడుతున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మద్యపాన వ్యసనం నుంచి విముక్తి పొందాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రావిపాటి హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిష నర్ కార్యాలయంలో అనంత ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్, ఆల్కాహాల్ అనామలీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మద్యపాన వ్యసనం వల్ల దుష్పరిణామాలు, దాని వల్ల సమాజంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన సదస్సుకు సూపరింటెండెంట్ పి. సుధీర్ బాబుతో కలిసి హాజరయ్యారు. ఎక్సైజ్ శాఖ డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించి వారికి వ్యసన విముక్తికై అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రాజేఖర్ గౌడ్, రామక్రిష్ణారెడ్డి, సీఐలు చంద్రహస్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద ఆర్య వైశ్యులను ఆదుకుంటాం

- న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్యామ్‌సుందర్ గుప్త ప్రమాణం


ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్యామ్‌సుందర్ గుప్త

నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పేద ఆర్యవైశ్యులను ఆదుకుంటామని న్యాయ, మైనార్టీ శాఖమంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల అమ్మవారిశాలలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్త ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ రుణాల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తానన్నారు. ఉమ్మడి జిల్లాల ఎన్నికల అధికారి, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వీరబొమ్మ నాగసత్యనారాయణ శ్యామ్‌సుందర్ గుప్తతో ప్రమాణ స్వీకారం చేయించారు. అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు కండే శ్యామ్‌సుందర్‌లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వాడి భాస్కర్, యువజన సంఘం అధ్యక్షుడు ధనుంజయ, జిల్లా మాజీ అధ్యక్షులు భవనాశి నాగ మహేష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీధర్ హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, రామశేషు, నెరవాటి సత్యనారాయణ, ఖండే ఆనంద్, బనగానపల్లె, ఆత్మకూరు, నందికొట్కూరు, శిరివెళ్ల, వెలుగోడు, బేతంచెర్ల, కొలనుభారతి, ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో అర్హులకు పదోన్నతి కల్పించాలి

- ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య
- సిబ్బందికి కొత్త కంప్యూటర్లు ఇవ్వాలి: జోనల్ కార్యదర్శి రాజశేఖర్


మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య

కర్నూలు రూరల్ ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్‌ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో అర్హులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి జీవీ నరసయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కర్నూలులోని ఏఐటీ యూసీ కార్యాలయంలో ఈయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగస్వామి, ఏవీరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశానికి నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. 2017నుంచి పెండింగ్‌లో ఉన్న ఆర్‌పీఎస్ అరియర్స్ పూర్తిగా చెల్లింపులు చేయించిన ఎండీకి వారు అభినందనలు తెలిపారు. 24 గంటలు పనిచేయడంతో ప్రతి ఏడాది దాదాపు 300మంది ఆర్టీసీ కార్మికులు అనారోగ్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ ఆర్టీసీ ప్రత్యేక అనుమ తులిచ్చి పాత పద్ధతిలోనే వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శులు మద్దిలేటి, మజీద్ మాట్లాడుతూ ఆర్టీసీలో వివిధ క్యాటగిరిలో ఉన్న సుమారు పదివేల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జోనల్ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ సంస్థలో ఏడీ, పీడీ, ఎస్‌పీడీ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కొత్త కంప్యూటర్‌లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ యస్ఏ.బాష, ట్రెజరర్ ముత్యాలరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ


అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పాములపాడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టకందాల గ్రామంలో సుంకుల పరమేశ్వరి, గంగమ్మ, జంబుల పరమేశ్వరి, లింగమయ్య నూతన దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శనివారం చివరిరోజు విగ్రహ ప్రతిష్ఠ వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నియోజకవర్గం టీడీపీ నాయకులు, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

బండిఆత్మకూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి కూలీలకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని వ్యకాస మండల కార్యదర్శి డేవిడ్, సీఐటీయూ నాయకుడు రత్నమయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బండిఆత్మకూరు, శింగవరం గ్రామాల్లో పనుల వద్ద ఉపాధి కూలీల సమస్యలు వారు అడిగి తెలుసుకున్నారు. 12 వారాల వేతనాలు రావాలని కూలీలు పేర్కొన్నారు. 15న నంద్యాల కలెక్టరేట్ ఎదుట ఉపాధి కూలీల సమస్యలపై జరిగ ధర్నాకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో రమేష్, సురేష్, లక్ష్మీదేవి,కిరణ్ పాల్గొన్నారు.

అర్బన్‌కాలనీలో డ్రైనేజీ సదుపాయం కల్పించాలి



సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అర్బన్‌కాలనీలో డ్రైనేజీ సదుపాయం కల్పించాలని సీపీఎం నాయకులు రణధీర్, షేక్ఇస్మాయిల్ పేర్కొన్నారు. అర్బన్‌కాలనీలో నెలకొన్న సమస్యలపై ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 1985లో అర్బన్‌కాలనీ ఏర్పాటైనప్పటి నుంచి మౌలిక సదుపాయలు కల్పించలేదన్నారు. కాలనీలో సరైన డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జబివుల్లా, చిన్నవలి, హబీబ్, మాబాషా ఉన్నారు.

వ్యసనాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వ్యసనాలకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని నంద్యాల అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఇందిరానగర్‌లో మద్యపానం, నాటుసారా, మత్తు కలిగించే పదార్థాలను వినియోగించడం వల్ల కలిగే అనర్థాలపై వ్యసన విముక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు మద్యపానానికి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కిశోర్‌కుమార్, ఎస్ఐలు వీరస్వామి, జగదీష్, వైద్యాధికారులు డాక్టర్ రాయుడు, డాక్టర్ కవిత ఉన్నారు.

ఆవుల మృతిని అడ్డుపెట్టుకొని వైసీపీ కుట్రలు

● శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): టీటీడీ గోశాలలో ఆవులు మరణించాయంటూ మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వైసీపీ కుట్రలు పన్నుతోందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో ఆవులు మృతిచెందాయని వైసీపీ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రెచ్చగొట్టేందుకు వైసీపీ ఈ కుట్రలకు తెరలేపుతున్నట్లు చెప్పారు. గతంలో వెంకటేశ్వరస్వామి పట్ల విమర్శలు చేసిన మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఎక్కడో మరణించిన ఆవులను టీటీడీలో మరణించాయని ప్రచారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించేందుకే వైసీపీ రోజుకో తప్పుడు విమర్శలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజలెవరూ ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని పిలుపునిచ్చారు.

శివాలయ పునర్నిర్మాణం

నంద్యాల రూరల్ ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో రెండు ఏళ్ల నుంచి నిర్మాణం చేపట్టారు. అప్పటి గుత్తేదారుడు మధ్యలో వదిలేయంతో ఇటీవల ఆంధ్రజ్యోతిలో శివయ్యకే శిక్ష అనే శీర్షికతో ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన దేవాదాయశాఖ అధికారులు గుడి పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఈవో వేణునాథ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణాన్ని రెండు దశల్లో రూ.72 లక్షలతో గర్భాలయం, అర్ధమండపం, విమాన గోపురం, నిర్మాణాలు చేస్తున్నట్లు ఆయన తెలపారు. రెండో దశలో రూ.2.5 కోట్లతో ఫ్లోరింగ్, ధ్వజస్తంభం, వాల్, తదితర పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

ఆత్మకూరురూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా పేర్కొన్నారు. శనివారం ఛలో బస్తి కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని సీహెచ్‌సీలో పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన మద్యం ధ్వంసం

ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ఆశాఖ అధికారులు ధ్వంసం చేశారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ సూపరిండెంట్ రాముడు సమక్షంలో ఆత్మకూరు పట్టణ శివార్లలో సుమారు 72 కేసుల్లో పట్టుబడిన 200 లీటర్ల నాటుసారా, 99.05లీటర్ల మద్యం, 4146 సీసాల్లోని 362.34 లీటర్ల నాన్ డ్యూటీపైడ్ మద్యాన్ని నేలపాలు చేశారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ సూపరింతిటెండెంట్ రాముడు మాట్లాడుతూ.. ఎవరైనా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే వదిలే ప్రసక్తే లేదన్నారు. అక్రమ సారా, మద్యం రవాణాపై 9440902585, 9177299067 నంబర్లకు సంప్రదించాలన్నారు.

అధ్యాపకుల సంఘం ఎన్నికలు

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల అసోసియేషన్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఎన్నికల అధికారి డాక్టర్ ఎం.రమేష్, అబ్జర్వర్ మురళీ మోహన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 52 మంది అధ్యాపకులకు గాను 50 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు ప్యానల్స్ మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో 15 ఓట్ల తేడాతో నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షులుగా విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా వెంకటప్రసాద్, కార్యదర్శిగా దివాకర్, జాయింట్ సెక్రటరీగా దర్గావలి, ట్రెజరర్‌గా శ్రీనివాసరెడ్డి, మహిళా కార్యదర్శిగా భాగ్యమ్మ, స్టేట్ కౌన్సిలర్స్‌గా పాపోడు, పెద్దయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తమ ఎన్నికలకు సహకరించిన డీఐఈవో సునీతకు నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ విద్యార్థుల సత్తా

● ఇంటర్ ఫలితాల్లో పెరిగిన ఉత్తీర్ణత


ఆనందంలో విద్యార్థినులు

ఇంటర్ ఫలితాలు శనివారం ప్రభుత్వం విడుదల చేసింది. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ప్రతిభ చాటాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాళ్లు తెలిపారు. అలాగే ప్రైవేటు కళాశాలల్లోని విద్యార్థులు సత్తా చాటారు. కాలేజీల్లో విద్యార్థులను అభినందించారు.

ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు శనివారం తెలిపారు. సెకండ్ ఇయర్‌కు సంబంధించి జనరల్ గ్రూపుల్లో 70 మంది పరీక్షలు రాయగా 42 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఇందులో కాశీసురేంద్ర 805/1000 (ఎంపీసీ), షాహీన్ 870/1000 (బైపీసీ), సిరివెన్నెల 836/1000 ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. వొకేషనల్ గ్రూపులకు సంబంధించి మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో రేష్మ, భరత్ అనే విద్యార్థులు 937/1000 (సీపీఅండ్ఎం), అనిల్‌కుమార్ 859/1000 (సెరికల్చర్), రాణి 957/1000 (సీఎస్ఈ) మార్కులతో రాణించినట్లు చెప్పారు. ఫస్ట్ ఇయర్ జనరల్ విభాగానికి సంబంధించి 142 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 24 మంది పాసైనట్లు తెలిపారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 156 మంది పరీక్షలు రాయగా అందులో 76 మంది పాసైనట్లు చెప్పారు.

ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆత్మకూరు పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కరనాయుడు శనివారం తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపునకు సంబంధించి నుజహత్ ఫాతిమ 470/460, దీపిక 458/470, చరణ్‌సాయి 455/470, తనుశ్రీ 453/470 మార్కులతో రాణించినట్లు చెప్పారు. అలాగే బైపీసీ విభాగానికి సంబంధించి సమిహ 433/440 మార్కులు, శిరీష 430/440, సాబిర 430/440, హన్సి సాత్విక 430/440, సీఈసీలో విజయదీపిక 433/500, సానియా మీర్జా 430/500 మార్కులు సాధించినట్లు చెప్పారు. అలాగే సెకండ్ ఇయర్‌లో బైపీసీలో వైష్ణవిబాయి 980/1000, షబాన 980/1000,, సుమయ తబుసుమ్ 973/1000, జయశ్రీ 970/1000, ఎంపీసీలో తస్మ 961/1000, సుమయ 958/1000, శారద 944/1000 మార్కులతో రాణించినట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో థెరిసా విద్యార్థుల ప్రతిభ :

ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూరులోని థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. శనివారం విడుదలైన ఫలితాల్లో సెకండియర్ ఎంపీసీలో ఆసిఫ్‌హుసేన్ 984/1000 మార్కులతో తాలుకా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా కార్తిక్ రెడ్డి 981మార్కులతో రాణించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో వెంకటగౌరీ 462/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించగా వెంకట మణిదీప్ 452, చరణ్ 452, మహ్మద్ సమీర్ 448 మార్కులతో రాణించినట్లు చెప్పారు. బైపీసీలో రామ్‌చరణ్‌సాయి 431/440, సుప్రజ430/440 మార్కులు సాధించగా సీఈసీలో రఫ్సాన 475/500, సుశీల 442/500 మార్కులతో రాణించినట్లు చెప్పారు. ఒకేషనల్ విభాగంలో అనూష 449/500 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.

ఇంటర్‌లో గిరిపుత్రుల ప్రతిభ

నున్నిపెంట,ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నున్నిపెంటలోని ఐటిడిఏ (చెంచు) కళాశాలలో చదువుతున్న గిరిపుత్రులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఇందులో గిరిజన ఆశ్రమ కాళాశాలకు చెందిన రెండవ సంవత్సంలో పరీక్షలకు 37 మంది విద్యార్థులు హాజరు కగా వారిలో 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రత్నమ్మ తెలిపారు.

మండల టాపర్‌గా డి.భారతి


డి. భారతి


టి. ధరణి

మిడుతూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో స్థానిక మోడల్ కాలేజ్ బైపీసీ గ్రూప్‌లో డి. భారతి అనే విద్యార్థి 977 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని అదేవిధంగా ఎంపీసీలో టి. ధరణి అనే విద్యార్థిని 956 మార్కులు సాధించి మండల ద్వితీయ టాపర్‌గా నిలిచినట్లు కాలేజి ప్రిన్సిపాల్ సలీంబాషా తెలిపారు. మొదటి సంవత్సరంలో 85 శాతం, ద్వితీయ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 68.3 శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ నాయక్ తెలిపారు. కేజీబీవీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 86 శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు.

సత్తా చాటిన గురుకులం, ఆదర్శ పాఠశాల విద్యార్థులు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జూపాడుబంగ్లాలోని అంబేడ్కర్ గురుకుల కళాశాల, ఆదర్శ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదుఉన్న విద్యార్థులు పరీక్షల్లో సత్తా చాటారు. గురుకులంలో మొదటి సంవత్సరంలో 88శాతం, ద్వితీయ సంవత్సరంలో 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఉసేని 976 మార్కులు, శివకుమార్ 959 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరంలో శివకుమార్‌నాయక్ అనే విద్యార్థి 460 మార్కులు, సంజయ్ 460 మా ర్కులు సాధించారు. ఆదర్శ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో పూజిత 955మార్కులు, ప్రణతి 947 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. మొదటి సంవత్సరంలో అశ్విని 382మార్కులు, ప్రణీత్‌కుమార్ 373 మార్కులు సాధించి కళాశాల మొదటిస్థానంలో నిలిచారు.

బాలికలదే హవా


మధులోహితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రఫిక్, అధ్యాపకులు

బండిఆత్మకూరు, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మండలంలో బాలికలే హవా చాటారు. శనివారం విడుదలైన ఫలితాల్లో బండిఆత్మకూరు మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో హరిప్రియ 449, బైపీసీలో మధులోహిత 424, సీఈసీలో సాయిప్రియ 449 మార్కులు సాధించారు, అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శిరీష 948, బైపీసీలో సుబ్బమ్మ 954, సీఈసీలో త్రిసంధ్య 800 సాధించారని ప్రిన్సిపాల్ రఫిక్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ఎంపీసీలో సునయన 404, సాయిభాగ్యశ్రీ 357, బైపీసీలో యాష్మిన్ 301, సీఈసీలో మాధవి 369 అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో నందిని 888, బైపీసీలో కరిష్మా 925, సీఈసీలో సుప్రజ791 మార్కులు అత్యధికంగా సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటనారాయణ తెలిపారు.


వి. కవిత


సుస్మిత


ఎం. మంజుల

పాములపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలే సత్తా చాటారు. పాములపాడులోని మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న సుస్మిత 1000/ 969 మార్కులు సాధింగా, ఇంటర్ ద్వితీయ సంవత్స రం బైపీసీ గ్రూపులో ఎం. మంజుల 968 మార్కులు సాధించింది.. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో కవిత 456 మార్కులు సాధించింది. ప్రిన్సిపాల్ రవీంద్ర విద్యార్థులను అభినంచారు. ఆయన మాట్లాడుతూ 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

నందికొట్కూరు విద్యార్థుల ప్రతిభ


శ్రీ నంది జూనియర్ కళాశాలలో కేక్ కట్ చేస్తున్న టాపర్ అఖిల్

నందికొట్కూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో నందికొట్కూరుకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న యస్.యం.డి అఖిల్ 990 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. బైపీసీలో 989 మార్కులతో ఎ.దీక్షిత, సీఈసీలో 922 మార్కులతో దివ్యలక్ష్మి టౌన్ టాపర్‌గా నిలిచారన్నారు. జూనియర్ విభాగంలో బైపీసీలో 434 మార్కులతో జి.రోహిణి, ఎంపీసీలో 464 మార్కులతో ఆర్.అమృతలు జిల్లా, స్టేట్ ర్యాంకులు సాధించారన్నారు. సీఈసీలో 458 మార్కులతో యమ్.నిఖిత టౌన్ టాపర్‌గా నిలిచారన్నారు. విద్యార్థులను ఆ కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ పుల్లాల రామచంద్రారెడ్డి అభినందించారు.


ఫైజా


మహిమలత


శ్రీసంధ్య


మానస

గడివేముల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాలలో 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్.ఫైజా 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్‌లో 94 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 54 మంది పాసయ్యారు. 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో శ్రీ సంధ్య 470 మార్కులకు గాను 447 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 7 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6 మంది ఉత్తీర్ణత సాధించారు. మహిమలత 1000 మార్కులకు గాను 1000 మార్కులకు గాను 936 మార్కులు సాధించింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 24 మంది పరీక్షలు రాయగా 6 మంది పాసయ్యారు. 470 మార్కులకు గాను బి.మానస 421 మార్కులు సాధించింది. విద్యార్థులకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రైవేట్ కళాశాలలు

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యో తి): ఇంటర్ పరీక్షా ఫలితాల్లో నంద్యాల ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి.

● నారాయణ జూనియర్ కళాశాల


నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు

నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో 2వ స్థానం, పట్టణంలో మొదటి స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో తేజేస్వర్ 465, దివ్య, సిరి, నాగతేజలు 464 మార్కులు సాధించారు, మొత్తం 321 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బైపీసీ విభాగంలో సరియు 436, షేక్ నసీఫా 431. ఫైజియా, ప్రీతిబాయిలు 430 మార్కులు సాధించా రు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సా యి గ్రీష్మాంజలి 988, బైపీసీ విభాగంలో సాబేరి 986 మార్కులతో టాపర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిస్ట్రిక్ట్ కోర్ డీన్ లింగేశ్వరరెడ్డి, డీన్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఏజీఎం అంజన్‌కుమార్‌రెడ్డిలు అభినందించారు.

● న్యూక్లియస్ జూనియర్ కళాశాల


రావూస్ కళాశాల విద్యార్థులు

సీనియర్ ఎంపీసీలో అనీసా తబసుమ్ 987, నీలిమ 984, బైపీసీలో మౌనిక 983, భవ్యశ్రీ 982, సీఈసీలో సాదియా సుల్తానా 967, కరీష్మా 955, జూనియర్ ఎంపీసీలో మధుసాహితి 464, భవ్యశ్రీ 463. బైపీసీలో రామ్‌శివ 433, వినీల 432, సీఈసీలో గాయిత్రి 459, ఎంఈసీలో సుప్రియ 486, ఉత్తేజ్ 483 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్‌రెడ్డి, డైరక్టర్ వాసుదేవరెడ్డిలు తెలిపారు.

● రావూస్ జూనియర్ కళాశాల

సీనియర్ బైపీసీ విభాగంలో మంజులత 991, ఎం పీసీ విభాగంలో చాకలిరవితేజ 989, జూనియర్ బైపీసీలో జేవి.మనోహర్ 436, ఎంపీసీలో సుల్తానా 464, సాయిఉషశ్రీ 464 మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు, డైరక్టర్ మోనిచంద్ర తెలిపారు.

● నేషనల్ జూనియర్ కళాశాల: సీనియర్ ఇంటర్ విద్యార్థులు ముల్లా అఖిల్ 976, సానియా 951, తబస్సుమ్ 938, సుహానా 923, జగదీశ్ 922, జూనియర్ ఇంటర్‌లో షేక్ అర్షియా 431, ఉమర్ 420, బైపీసీలో మునీరా 399, సీఈసీలో 487 మార్కులు సాధించినట్లు కళాశాల అధినేత డాక్టర్ ఎస్.ఇంతియాజ్‌అహ్మద్, ప్రిన్సిపల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపల్ ఇస్మాయిల్‌పీర్‌లు తెలిపారు.


నేషనల్ కళాశాల విద్యార్థులు

సీతారామపురంలో ఘర్షణ

మహానంది, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మహానంది మండలం సీతారామపురం గ్రామంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డ సంఘటనలో 7 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన నిమ్మ అంజనేయులు, నాగనరసింహులు మధ్య వచ్చిన బేదాభిప్రాయాల మేరకు శుక్రవారం సాయంత్రం వీరితో పాటు ఇరువురి తరుపున మరో 5 మంది ఘర్షణ పడ్డారు. ఈసంఘటనలో ఇరువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి

మహానంది, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మహానంది మండలం నందిపల్లి మెట్ట వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు శ్రీనివాసులు(63) చికిత్సపొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. గాజులపల్లి నుండి నంద్యాల వైపు వెళ్తున్న ఆటో మృతుడు శ్రీనివాసులు ప్రయాణిస్తున్న సమయంలో నందిపల్లి మెట్ట వద్దకు ఆటో రాగానే నంద్యాల నుంచి గోపవరంకు వస్తున్న వెంకటేశ్వర్లు మోటర్‌బైక్ ఢీకొంది. గాయపడ్డ శ్రీనివాసులును చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

మహానందికి చేరుకున్న కపిల గోవు

మహానంది,ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో కపిల గోవు భక్తులకు దర్శనమిస్తుంది.మహానంది క్షేత్ర చరిత్రలో కపిల గోవుకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి శ్రీశైలం క్షేత్రం నుంచి మహానందికి కపిల గోవును శనివారం ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలో గోవును అందంగా అలంకరించి అర్చకులు శరభయ్య పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనం కోసం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు యాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్యలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

బండిఆత్మకూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దదేవళాపురం శివారులో వెలసిన ఏకశిలా అభయాంజనేయుడిని భక్తులు దర్శించుకున్నారు. శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకుడు శివరాజునాయక్ వేకువ జామునే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ఆకుపూజ చేయించారు.

గడివేముల: మండలంలోని గ్రంధివేముల గ్రామంలో అభయాంజనేయస్వామి, ధ్వజప్రతిష్ఠ ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు గణపతిపూజ, ప్రతిష్ఠ విశేష సంకల్పం, పుణ్యాహవచన కార్యక్రమాలు నిర్వహించారు. నూతన విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించి జలాదివాసం చేశారు.

పైప్‌లైన్ పనులను ఆపాలి: సీపీఎం


పైప్‌లైన్ వద్ద నిరసన తెలుపుతున్న టీడీపీ, సీపీఐ, సీపీఎం, ఇతర సంఘాల నాయకులు

నందికొట్కూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పైప్‌లైన్ పనులను ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరరావు హెచ్చరించారు. శనివారం పగిడ్యాల రోడ్డు బ్రహ్మంగారి మఠం వద్ద ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు మండల కేంద్రంలో స్టీల్ ప్లాంట్ కు తీసుకెళ్తున్న నీటి పైప్‌లైన్‌ను సీపీఎం, సీపీఐ, టీడీపీ, ఇతర సంఘాల నాయకులు అడ్డుకున్నారు. టీడీపీ కౌన్సిలర్ చాంద్‌బాషా, రావూఫ్, లాలుప్రసాద్, నాయబ్, సీపీఎం నాయకులు నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు రఘురాంమూర్తి మాట్లాడుతూ ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు మండలంలో జరుగుతున్న స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం నందికొట్కూరు మున్సిపాలిటీలో ఎనిమిది అడుగుల లోతు, 8 అడుగుల వెడల్పుతో పైప్‌లైన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని వల్ల పట్టణంలోని పాతబస్టాండ్‌తో పాటు రెండు కిలోమీటర్ల పొడవులో ఉన్న షాపులు, ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించిన మంచినీటి పైప్‌లైన్ పగిలిపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సప్లయర్స్ సత్యనారాయణ, డాక్టర్స్ అసోసియేషన్ నాయకుడు డా.రమేష్, కిరాణం అసోసియేషన్ నాయకులు మన్సూర్ భాష, విజయ్‌కుమార్, మెడికల్ షాప్ రంగయ్య, సీపీఎం నాయకులు గోపాలకృష్ణ, ఉస్మాన్ బాషా, అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

నేడు తర్తూరు రంగనాథుడి రథోత్సవం


ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథుడు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తర్తూరు గ్రామంలోని లక్ష్మీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి సాయికుమార్, కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. రథోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

● 14న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

తర్తూరు జాతర సందర్భంగా ఈనెల 14న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 14న పాలబండ విభాగం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గెలుపొందిన వృషభరాజుల యజమానులకు బహుమతులు వరసగా రూ. 40వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు, రూ. 15వేలు, రూ. 10వేలు అందజేయనున్నట్లు చెప్పారు.

● 15న సీనియర్ విభాగం పెద్దబండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గెలుపొందిన వృషభరాజులకు బహుమతులు వరసగా రూ. 70వేలు, రూ. 50వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు, రూ.10వేలు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

● తర్తూరు జాతరకు లక్షలాది మంది భక్తులు వస్తుండడంతో పోలీసుశాఖ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. శనివారం తర్తూరులో పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేశారు. జాతరలో ఎటువంటి ఘటనలు జరుగకుండా ఒకరు డీఎస్పీ, ఒకరు సీఐ, నలుగురు ఎస్ఐలు, 40 మంది పోలీసులను కేటాయించారు. ఎవరెవరు ఎక్కడ విధులు నిర్వహించాలని వారికి సీఐ సుబ్రహ్మణ్యం సూచనలు, సలహాలను అందించారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ


అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పాములపాడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టకందాల గ్రామంలో సుంకుల పరమేశ్వరి, గంగమ్మ, జంబుల పరమేశ్వరి, లింగమయ్య నూతన దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శనివారం చివరిరోజు విగ్రహ ప్రతిష్ఠ వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నియోజకవర్గం టీడీపీ నాయకులు, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

బండిఆత్మకూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి కూలీలకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని వ్యకాస మండల కార్యదర్శి డేవిడ్, సీఐటీయూ నాయకుడు రత్నమయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బండిఆత్మకూరు, శింగవరం గ్రామాల్లో పనుల వద్ద ఉపాధి కూలీల సమస్యలు వారు అడిగి తెలుసుకున్నారు. 12 వారాల వేతనాలు రావాలని కూలీలు పేర్కొన్నారు. 15న నంద్యాల కలెక్టరేట్ ఎదుట ఉపాధి కూలీల సమస్యలపై జరిగ ధర్నాకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో రమేష్, సురేష్, లక్ష్మీదేవి,కిరణ్ పాల్గొన్నారు.

అర్బన్‌కాలనీలో డ్రైనేజీ సదుపాయం కల్పించాలి


సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అర్బన్‌కాలనీలో డ్రైనేజీ సదుపాయం కల్పించాలని సీపీఎం నాయకులు రణధీర్, షేక్‌ఇస్మాయిల్ పేర్కొన్నారు. అర్బన్‌కాలనీలో నెలకొన్న సమస్యలపై ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 1985లో అర్బన్‌కాలనీ ఏర్పాటైనప్పటి నుంచి మౌలిక సదుపాయలు కల్పించలేదన్నారు. కాలనీలో సరైన డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జబివుల్లా, చిన్నవలి, హబీబ్, మాబాషా ఉన్నారు.

వ్యసనాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వ్యసనాలకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని నంద్యాల అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఇందిరానగర్‌లో మద్యపానం, నాటుసారా, మత్తు కలిగించే పదార్థాలను వినియోగించడం వల్ల కలిగే అనర్థాలపై వ్యసన విముక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు మద్యపానానికి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కిశోర్‌కుమార్, ఎస్‌ఐలు వీరస్వామి, జగదీష్, వైద్యాధికారులు డాక్టర్ రాయుడు, డాక్టర్ కవిత ఉన్నారు.

ఆవుల మృతిని అడ్డుపెట్టుకొని వైసీపీ కుట్రలు

● శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): టీటీడీ గోశాలలో ఆవులు మరణించాయంటూ మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వైసీపీ కుట్రలు పన్నుతోందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో ఆవులు మృతిచెందాయని వైసీపీ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రెచ్చగొట్టేందుకు వైసీపీ ఈ కుట్రలకు తెరలేపుతున్నట్లు చెప్పారు. గతంలో వెంకటేశ్వరస్వామి పట్ల విమర్శలు చేసిన మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఎక్కడో మరణించిన ఆవులను టీటీడీలో మరణించాయని ప్రచారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించేందుకే వైసీపీ రోజుకో తప్పుడు విమర్శలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజలెవరూ ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని పిలుపునిచ్చారు.

శివాలయ పునర్నిర్మాణం

నంద్యాల రూరల్ ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో రెండు ఏళ్ల నుంచి నిర్మాణం చేపట్టారు. అప్పటి గుత్తేదారుడు మధ్యలో వదిలేయంతో ఇటీవల ఆంధ్రజ్యోతిలో శివయ్యకే శిక్ష అనే శీర్షికతో ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన దేవాదాయశాఖ అధికారులు గుడి పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఈవో వేణునాథ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణాన్ని రెండు దశల్లో రూ.72 లక్షలతో గర్భాలయం, అర్ధమండపం, విమాన గోపురం, నిర్మాణాలు చేస్తున్నట్లు ఆయన తెలపారు. రెండో దశలో రూ.2.5 కోట్లతో ఫ్లోరింగ్, ధ్వజ స్తంభం, వాల్, తదితర పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

ఆత్మకూరురూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా పేర్కొన్నారు. శనివారం ఛలో బస్తీ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని సీహెచ్‌సీలో పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన మద్యం ధ్వంసం

ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ఆశాఖ అధికారులు ధ్వంసం చేశారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ సూపరిండెంట్ రాముడు సమక్షంలో ఆత్మకూరు పట్టణ శివార్లలో సుమారు 72 కేసుల్లో పట్టుబడిన 200 లీటర్ల నాటుసారా, 99.05లీటర్ల మద్యం, 4146 సీసాల్లోని 362.34 లీటర్ల నాన్ డ్యూటీపైడ్ మద్యాన్ని నేలపాలు చేశారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ సూపరింతిటెండెంట్ రాముడు మాట్లాడుతూ.. ఎవరైనా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే వదిలే ప్రసక్తే లేదన్నారు. అక్రమ సారా, మద్యం రవాణాపై 9440902585, 9177299067 నంబర్లకు సంప్రదించాలన్నారు.

అధ్యాపకుల సంఘం ఎన్నికలు

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల అసోసియేషన్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఎన్నికల అధికారి డాక్టర్ ఎం.రమేష్, అబ్జర్వర్ మురళీమోహన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 52 మంది అధ్యాపకులకు గాను 50 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు ప్యానల్స్ మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో 15 ఓట్ల తేడాతో నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షులుగా విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా వెంకటప్రసాద్, కార్యదర్శిగా దివాకర్, జాయింట్ సెక్రటరీగా దర్గావలి, ట్రెజరర్‌గా శ్రీనివాసరెడ్డి, మహిళా కార్యదర్శిగా భాగ్యమ్మ, స్టేట్ కౌన్సిలర్స్‌గా పాపోడు, పెద్దయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తమ ఎన్నికలకు సహకరించిన డీఐఈవో సునీతకు నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ విద్యార్థుల సత్తా

● ఇంటర్ ఫలితాల్లో పెరిగిన ఉత్తీర్ణత


ఆనందంలో విద్యార్థినులు

ఇంటర్ ఫలితాలు శనివారం ప్రభుత్వం విడుదల చేసింది. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ప్రతిభ చాటాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాళ్లు తెలిపారు. అలాగే ప్రైవేటు కళాశాలల్లోని విద్యార్థులు సత్తా చాటారు. కాలేజీల్లో విద్యార్థులను అభినందించారు.

ఆత్మకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు శనివారం తెలిపారు. సెకండ్ ఇయర్‌కు సంబంధించి జనరల్ గ్రూపుల్లో 70 మంది పరీక్షలు రాయగా 42 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఇందులో కాశీసురేంద్ర 805/1000 (ఎంపీసీ), షాహీన్ 870/1000 (బైపీసీ), సిరివెన్నెల 836/1000 ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. వొకేషనల్ గ్రూపులకు సంబంధించి మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో రేష్మ, భరత్ అనే విద్యార్థులు 937/1000 (సీపీఅండ్ఎం), అనిల్‌కుమార్ 859/1000 (సెరికల్చర్), రాణి 957/1000 (సీఎస్‌ఈ) మార్కులతో రాణించినట్లు చెప్పారు. ఫస్ట్ ఇయర్ జనరల్ విభాగానికి సంబంధించి 142 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 24 మంది పాసైనట్లు తెలిపారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 156 మంది పరీక్షలు రాయగా అందులో 76 మంది పాసైనట్లు చెప్పారు.

ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆత్మకూరు పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కరనాయుడు శనివారం తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపునకు సంబంధించి నుజహత్ ఫాతిమ 470/460, దీపిక 458/470, చరణ్‌సాయి 455/470, తనుశ్రీ 453/470 మార్కులతో రాణించినట్లు చెప్పారు. అలాగే బైపీసీ విభాగానికి సంబంధించి సమిహ 433/440 మార్కులు, శిరీష 430/440, సాబిర 430/440, హన్సి సాత్విక 430/440, సీఈసీలో విజయదీపిక 433/500, సానియా మీర్జా 430/500 మార్కులు సాధించినట్లు చెప్పారు. అలాగే సెకండ్ ఇయర్‌లో బైపీసీలో వైష్ణవిబాయి 980/1000, షబాన 980/1000,, సుమయ తబుసుమ్ 973/1000, జయశ్రీ 970/1000, ఎంపీసీలో తస్మ 961/1000, సుమయ 958/1000, శారద 944/1000 మార్కులతో రాణించినట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో థెరిసా విద్యార్థుల ప్రతిభ :

ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూరులోని థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. శనివారం విడుదలైన ఫలితాల్లో సెకండియర్ ఎంపీసీలో ఆసిఫ్‌హుసేన్ 984/1000 మార్కులతో తాలుకా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా కార్తిక్ రెడ్డి 981మార్కులతో రాణించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో వెంకటగౌరీ 462/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించగా వెంకట మణిదీప్ 452, చరణ్ 452, మహ్మద్ సమీర్ 448 మార్కులతో రాణించినట్లు చెప్పారు. బైపీసీలో రామ్‌చరణ్‌సాయి 431/440, సుప్రజ430/440 మార్కులు సాధించగా సీఈసీలో రష్నాన 475/500, సుశీల 442/500 మార్కులతో రాణించినట్లు చెప్పారు. ఒకేషనల్ విభాగంలో అనూష 449/500 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.

ఇంటర్‌లో గిరిపుత్రుల ప్రతిభ

సున్నిపెంట,ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సున్నిపెంటలోని ఐటీడీఏ (చెంచు) కళాశాలలో చదువుతున్న గిరిపుత్రులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఇందులో గిరిజన ఆశ్రమ కాళాశాలకు చెందిన రెండవ సంవత్సంలో పరీక్షలకు 37 మంది విద్యార్థులు హాజరు కగా వారిలో 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రత్నమ్మ తెలిపారు.

మండల టాపర్‌గా డి.భారతి


డి. భారతి


టి. ధరణి

మిడుతూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో స్థానిక మోడల్ కాలేజ్ బైపీసీ గ్రూప్‌లో డి. భారతి అనే విద్యార్థి 977 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని అదేవిధంగా ఎంపీసీలో టి. ధరణి అనే విద్యార్థిని 956 మార్కులు సాధించి మండల ద్వితీయ టాపర్‌గా నిలిచినట్లు కాలేజి ప్రిన్సిపాల్ సలీంబాషా తెలిపారు. మొదటి సంవత్సరంలో 85 శాతం, ద్వితీయ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 68.3 శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ నాయక్ తెలిపారు. కేజీబీవీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 86 శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు.

సత్తా చాటిన గురుకులం, ఆదర్శ పాఠశాల విద్యార్థులు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జూపాడుబంగ్లాలోని అంబేడ్కర్ గురుకుల కళాశాల, ఆదర్శ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదుఉన్న విద్యార్థులు పరీక్షల్లో సత్తా చాటారు. గురుకులంలో మొదటి సంవత్సరంలో 88శాతం, ద్వితీయ సంవత్సరంలో 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఉసేని 976 మార్కులు, శివకుమార్ 959 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరంలో శివకుమార్‌నాయక్ అనే విద్యార్థి 460 మార్కులు, సంజయ్ 460 మా ర్కులు సాధించారు. ఆదర్శ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో పూజిత 955మార్కులు, ప్రణతి 947 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. మొదటి సంవత్సరంలో అశ్విని 382మార్కులు, ప్రణీత్‌కుమార్ 373 మార్కులు సాధించి కళాశాల మొదటిస్థానంలో నిలిచారు.

బాలికలదే హవా


మధులోహితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రఫిక్, అధ్యాపకులు

బండిఆత్మకూరు, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మండలంలో బాలికలే హవా చాటారు. శనివారం విడుదలైన ఫలితాల్లో బండిఆత్మకూరు మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో హరిప్రియ 449, బైపీసీలో మధులోహిత 424, సీఈసీలో సాయిప్రియ 449 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శిరీష 948, బైపీసీలో సుబ్బమ్మ 954, సీఈసీలో త్రిసంధ్య 800 సాధించారని ప్రిన్సిపాల్ రఫిక్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ఎంపీసీలో సునయన 404, సాయిభాగ్యశ్రీ 357, బైపీసీలో యాష్మిన్ 301, సీఈసీలో మాధవి 369 అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో నందిని 888, బైపీసీలో కరిష్మా 925, సీఈసీలో సుప్రజ791 మార్కులు అత్యధికంగా సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటనారాయణ తెలిపారు.


వి. కవిత


సుస్మిత


ఎం. మంజుల

పాములపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలే సత్తా చాటారు. పాములపాడులోని మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న సుస్మిత 1000/ 969 మార్కులు సాధించగా, ఇంటర్ ద్వితీయ సంవత్స రం బైపీసీ గ్రూపులో ఎం. మంజుల 968 మార్కులు సాధించింది.. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో కవిత 456 మార్కులు సాధించింది. ప్రిన్సిపాల్ రవీంద్ర విద్యార్థులను అభినంచారు. ఆయన మాట్లాడుతూ 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

నందికొట్కూరు విద్యార్థుల ప్రతిభ


శ్రీ నంది జూనియర్ కళాశాలలో కేక్ కట్ చేస్తున్న టాపర్ అఖిల్

నందికొట్కూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో నందికొట్కూరుకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న యస్.యం.డి అఖిల్ 990 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. బైపీసీలో 989 మార్కులతో ఎ.దీక్షిత, సీఈసీలో 922 మార్కులతో దివ్యలక్ష్మి టౌన్ టాపర్‌గా నిలిచారన్నారు. జూనియర్ విభాగంలో బైపీసీలో 434 మార్కులతో జి.రోహిణి, ఎంపీసీలో 464 మార్కులతో ఆర్.అమృతలు జిల్లా, స్టేట్ ర్యాంకులు సాధించారన్నారు. సీఈసీలో 458 మార్కులతో యమ్.నిఖిత టౌన్ టాపర్‌గా నిలిచారన్నారు. విద్యార్థులను ఆ కళాశాల ఛైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ పుల్లాల రామచంద్రారెడ్డి అభినందించారు.


ఫైజా


మహిమలత


శ్రీసంధ్య


మానస

గడివేముల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాలలో 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్.ఫైజా 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్‌లో 94 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 54 మంది పాసయ్యారు. 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో శ్రీసంధ్య 470 మార్కులకు గాను 447 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 7 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6 మంది ఉత్తీర్ణత సాధించారు. మహిమలత 1000 మార్కులకు గాను 1000 మార్కులకు గాను 936 మార్కులు సాధించింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 24 మంది పరీక్షలు రాయగా 6 మంది పాసయ్యారు. 470 మార్కులకు గాను బిమానస 421 మార్కులు సాధించింది. విద్యార్థులకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రైవేట్ కళాశాలలు

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యో తి): ఇంటర్ పరీక్షా ఫలితాల్లో నంద్యాల ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి.

● నారాయణ జూనియర్ కళాశాల


నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు

నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో 2వ స్థానం, పట్టణంలో మొదటి స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో తేజేస్వర్ 465, దివ్య సిరి, నాగతేజలు 464 మార్కులు సాధించారు, మొత్తం 321 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బైపీసీ విభాగంలో సరియు 436, షేక్ నసీఫా 431. ఫైజియా, ప్రీతిబాయిలు 430 మార్కులు సాధించా రు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సా యి గ్రీష్మాంజలి 988, బైపీసీ విభాగంలో సాబేరి 986 మార్కులతో టాపర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిస్ట్రిక్ట్ కోర్ డీన్ లింగేశ్వరరెడ్డి, డీన్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఏజీఎం అంజన్‌కుమార్‌రెడ్డిలు అభినందించారు.

● న్యూక్లియస్ జూనియర్ కళాశాల


రావూస్ కళాశాల విద్యార్థులు

సీనియర్ ఎంపీసీలో అనీసా తబసుమ్ 987, నీలిమ 984, బైపీసీలో మౌనిక 983, భవ్యశ్రీ 982, సీఈసీలో సాదియా సుల్తానా 967, కరీష్మా 955, జూనియర్ ఎంపీసీలో మధుసాహితి 464, భవ్యశ్రీ 463. బైపీసీలో రామ్‌శివ 433, వినీల 432, సీఈసీలో గాయిత్రి 459, ఎంఈసీలో సుప్రియ 486, ఉత్తేజ్ 483 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్‌రెడ్డి, డైరక్టర్ వాసుదేవరెడ్డిలు తెలిపారు.

● రావూస్ జూనియర్ కళాశాల

సీనియర్ బైపీసీ విభాగంలో మంజులత 991, ఎం పీసీ విభాగంలో చాకలిరవితేజ 989, జూనియర్ బైపీసీలో జేవీ.మనోహర్ 436, ఎంపీసీలో సుల్తానా 464, సాయిఉషశ్రీ 464 మార్కులు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ ఏఎంవి అప్పారావు, డైరక్టర్ మోనిచంద్ర తెలిపారు.

● నేషనల్ జూనియర్ కళాశాల: సీనియర్ ఇంటర్ విద్యార్థులు ముల్లా అఖిల్ 976, సానియా 951, తబస్సుమ్ 938, సుహానా 923, జగదీశ్ 922, జూనియర్ ఇంటర్‌లో షేక్ అర్షియా 431, ఉమర్ 420, బైపీసీలో మునీరా 399, సీఈసీలో 487 మార్కులు సాధించినట్లు కళాశాల అధినేత డాక్టర్ ఎస్.ఇంతియాజ్‌అహ్మద్, ప్రిన్సిపల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపల్ ఇస్మాయిల్‌పీర్‌లు తెలిపారు.


నేషనల్ కళాశాల విద్యార్థులు

సీతారామపురంలో ఘర్షణ

మహానంది, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మహానంది మండలం సీతారామపురం గ్రామంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డ సంఘటనలో 7 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన నిమ్మ ఆంజనేయులు, నాగనరసింహులు మధ్య వచ్చిన బేదాభిప్రాయాల మేరకు శుక్రవారం సాయంత్రం వీరితో పాటు ఇరువురి తరుపున మరో 5 మంది ఘర్షణ పడ్డారు. ఈసంఘటనలో ఇరువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి

మహానంది, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మహానంది మండలం నందిపల్లి మెట్ట వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు శ్రీనివాసులు(63) చికిత్సపొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. గాజులపల్లి నుండి నంద్యాల వైపు వెళ్తున్న ఆటో మృతుడు శ్రీనివాసులు ప్రయాణిస్తున్న సమయంలో నందిపల్లి మెట్ట వద్దకు ఆటో రాగానే నంద్యాల నుంచి గోపవరంకు వస్తున్న వెంకటేశ్వర్లు మోటర్‌బైక్ ఢీకొంది. గాయపడ్డ శ్రీనివాసులును చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మహానందికి చేరుకున్న కపిల గోవు

మహానంది,ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో కపిల గోవు భక్తులకు దర్శనమిస్తుంది.మహానంది క్షేత్ర చరిత్రలో కపిల గోవుకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి శ్రీశైలం క్షేత్రం నుంచి మహానందికి కపిల గోవును శనివారం ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలో గోవును అందంగా అలంకరించి అర్చకులు శరభయ్య పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనం కోసం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు యాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్యలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

బండిఆత్మకూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దదేవళాపురం శివారులో వెలసిన ఏకశిలా అభయాంజనేయుడిని భక్తులు దర్శించుకున్నారు. శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకుడు శివరాజునాయక్ వేకువ జామునే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ఆకుపూజ చేయించారు.

గడివేముల: మండలంలోని గ్రంధివేముల గ్రామంలో అభయాంజనేయస్వామి, ధ్వజప్రతిష్ఠ ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు గణపతిపూజ, ప్రతిష్ఠ విశేష సంకల్పం, పుణ్యాహవచన కార్యక్రమాలు నిర్వహించారు. నూతన విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించి జలాదివాసం చేశారు.

పైప్‌లైన్ పనులను ఆపాలి: సీపీఎం


పైప్‌లైన్ వద్ద నిరసన తెలుపుతున్న టీడీపీ, సీపీఐ, సీపీఎం, ఇతర సంఘాల నాయకులు

నందికొట్కూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పైప్‌లైన్ పనులను ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరరావు హెచ్చరించారు. శనివారం పగిడ్యాల రోడ్డు బ్రహ్మంగారి మఠం వద్ద ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు మండల కేంద్రంలో స్టీల్ ప్లాంట్ కు తీసుకెళ్తున్న నీటి పైప్‌లైన్‌ను సీపీఎం, సీపీఐ, టీడీపీ, ఇతర సంఘాల నాయకులు అడ్డుకున్నారు. టీడీపీ కౌన్సిలర్ చాంద్‌బాషా, రావూఫ్, లాలుప్రసాద్, నాయబ్, సీపీఎం నాయకులు నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు రఘురాంమూర్తి మాట్లాడుతూ ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు మండలంలో జరుగుతున్న స్టీల్ ప్లాట్ అవసరాల కోసం నందికొట్కూరు మున్సిపాలిటీలో ఎనిమిది అడుగుల లోతు, 8 అడుగుల వెడల్పుతో పైప్‌లైన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని వల్ల పట్టణంలోని పాతబస్టాండ్‌తో పాటు రెండు కిలోమీటర్ల పొడవులో ఉన్న షాపులు, ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించిన మంచినీటి పైప్‌లైన్ పగిలిపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సప్లయర్స్ సత్యనారాయణ, డాక్టర్స్ అసోసియేషన్ నాయకుడు డా.రమేష్, కిరాణం అసోసియేషన్ నాయకులు మన్సూర్ భాష, విజయ్‌కుమార్, మెడికల్ షాప్ రంగయ్య, సీపీఎం నాయకులు గోపాలకృష్ణ, ఉస్మాన్ బాషా, అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

నేడు తర్తూరు రంగనాథుడి రథోత్సవం


ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథుడు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తర్తూరు గ్రామంలోని లక్ష్మీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి సాయికుమార్, కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. రథోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

● 14న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

తర్తూరు జాతర సందర్భంగా ఈనెల 14న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 14న పాలబండ విభాగం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గెలుపొందిన వృషభరాజుల యజమానులకు బహుమతులు వరసగా రూ. 40వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు, రూ. 15వేలు, రూ. 10వేలు అందజేయనున్నట్లు చెప్పారు.

● 15న సీనియర్ విభాగం పెద్దబండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గెలుపొందిన వృషభరాజులకు బహుమతులు వరసగా రూ. 70వేలు, రూ. 50వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు, రూ.10వేలు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

● తర్తూరు జాతరకు లక్షలాది మంది భక్తులు వస్తుండడంతో పోలీసుశాఖ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. శనివారం తర్తూరులో పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేశారు. జాతరలో ఎటువంటి ఘటనలు జరగకుండా ఒకరు డీఎస్పీ, ఒకరు సీఐ, నలుగురు ఎస్ఐలు, 40 మంది పోలీసులను కేటాయించారు. ఎవరెవరు ఎక్కడ విధులు నిర్వహించాలని వారికి సీఐ సుబ్రహ్మణ్యం సూచనలు, సలహాలను అందించారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర


డోన్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న సీఐలు

డోన్ రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో హనుమాన్ శోభాయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా, రూరల్ సీఐ రాకేష్ శోభాయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఇన్‌చార్జి ఆనంద్ ప్రసాద్, డోన్ వినాయక కమిటీ ప్రధాన కార్యదర్శి వై.హనుమంతరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంక టరమణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్యాపిలిలోని..

ప్యాపిలి: పట్టణంలోని మధ్యగేరి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠ పూజలు ప్రారంభం


ప్రతిష్ఠ పూజలను ప్రారంభించిన అర్చకులు

రుద్రవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రుద్రవరం సమీపంలో దొర్నీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో శనివారం వైభవంగా ధ్వజ శిఖర కలశ నాగ ప్రతిష్ఠ పూజలు ప్రారంభించారు. అర్చకులు శేష ఫణిశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు ప్రారంభించారు. గోపూజ, గంగపూజ, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, రక్షబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాసనం, ప్రధాన దేవతా కలశస్థాపనం, అభిషేకం, జలాధివాసం, దీక్షాహోమం, జపాలు, అగ్ని ప్రతిష్ఠ పూజలు చేశారు. రుద్రవరం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు , భక్తులు తరలివచ్చారు.

ఘనంగా గ్రామోత్సవం

సంజామల,ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక అంబాభవాని కండేరాయస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం గ్రామోత్సవం వైభవంగా సాగింది. వేద పండితులు ఇరివింటి నాగఫణి శర్మ, తాండ్రా సుధాచక్రవర్తి బృందం ఆధ్వర్యంలో ఉదయం 8గంటలకు ప్రాతఃకాలపూజ విగ్రహాలకు పంచామృతాభిషేకం, హోమం, గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు భావసార క్షత్రీయ మిత్ర బృందం తీర్థప్రసాదాల అందించారు. అనంతరం అన్నదానం చేశారు.

చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు

బనగానపల్లె, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందవరం చౌడేశ్వరి మాత ఆలయంలో శనివారం సహస్ర దీపాలంకరణ, పల్లకి సేవ, ఊయలసేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈవో కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పీవీ. కుమార్‌రెడ్డి, సిబ్బంది ఆధ్వ ర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని ఉద యం అమ్మవారి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. సా యంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తికి అలంకరణ చేసి సహస్ర దీ పాలంకరణ సేవ అంగరంగ వైభోగంగా నిర్వహించారు. అధిక సంఖ్య లో భక్తులు ఊయలసేవ, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాల్లో పాల్గొని నందవరం శ్రీ చౌడేశ్వరి మాతను దర్శించుకుని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు.

విద్యార్థులకు అవగాహన

డోన్ టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుస్మిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యపానానికి దూరంగా ఉండాలి

కోవెలకుంట్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మద్యపానానికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోవెలకుంట్ల ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ సందీప్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పాలిమర్స్, కోల్ట్ స్టోరేజీలో పనిచేస్తున్న కార్మికులు, హమాలీలకు మద్యపానం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి సందీప్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌నాయక్. హెడ్ కానిస్టేబులు లక్ష్మిరెడ్డి, కానిస్టేబులు రమేశ్ పాల్గొన్నారు.

డోన్ రూరల్: సారా వ్యసనానికి దూరంగా ఉండాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ వరలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని ఉడుములపాడు గ్రామ సమీపంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీ కార్మికులకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యం తాగడం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ దౌలత్‌ఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యా చైతన్య సదస్సు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలపై ఈ నెల 13న కర్నూలు పట్టణంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా సదస్సును జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి బాబాఫకృద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు హాజరుకావాలన్నారు.

ఆధ్యాత్మిక భావంతో నడవాలి

ఉయ్యాలవాడ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావంతో నడవాలని ఉపన్యాసకులు కృష్ణానంద, శ్రేయానంద సరస్వతి అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామసమీపంలోని కుందూనది ఒడ్డున వెలసిన వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారంతో ముగిసింది. 16 మంది దంపతులు గీత జ్ఞాన యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్ర మంలో ఉపన్యాసకులు స్కంద దేవానందగిరి, శిల్పా, భక్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

చాగలమర్రి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పాము కాటుకు గురైన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈఘటన మండలంలోని కొలుములపేట గ్రామంలో శనివారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన మరియమ్మ (42) మూడు రోజుల క్రితం పొలం పనులకు వెళ్లి పాముకాటుకు గురైంది. చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. ప్రభుత్వపరంగా సాయం అందించి ఆదుకోవాలని కుటుంబీకులు కోరారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

- తప్పిన పెను ప్రమాదం


స్తంభాన్ని ఢీకొన్న లారీ

చాగలమర్రి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ముత్యాలపాడు బస్టాండులో శనివారం సాయంత్రం విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. లోడ్ తీసుకెళ్తున్న లారీ బస్టాండు సమీపానికి రాగానే ఇనుప విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం వంగింది. దీంతో పెను ప్రమా దం తప్పింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రమాదం తప్పింది. దీంతో ప్రజలు, వాహనదారులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల హవా

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు గత చరిత్రను తిరగరాశారు. ఎప్పుడూ కార్పొరేట్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటుతుండగా ఈ సారి మాత్రం ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో కూడా ఉత్తమ ఫలితాలు వచ్చాయి.


రమణమ్మ(938) కేజీబీవీ, ప్యాపిలి


రవికిరణ్(910) ప్రభుత్వ కళాశాల

ప్యాపిలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 78.57 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 70 మంది విద్యార్థులకు గాను 55 మంది ఉత్తీర్ణత పొందారు. ఎంపీసీ విద్యార్థి రవికిరణ్ 910 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. అలాగే బైపీసీ విద్యార్థిని సుస్మిత 898 మార్కులు సాధించి రెండవ టాపర్ నిలిచారు. కాగా ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం తగ్గిపోయింది. 104 మంది విద్యార్థులకు గాను కేవలం 32 మంది ఉత్తీర్ణత సాధించారు.

కేజీబీవీలో విద్యార్థునుల ప్రతిభ

స్థానిక కేజీబీవీలో ఇంటర్ ఫలితాల్లో విద్యార్థునులు ప్రతిభ కనపరిచారు. ద్వితీయ సంవత్సరంలో 85శాతం, ప్రథమ సంవత్సరంలో 58శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రమణమ్మ ఎంపీసీలో 938 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు.

రుద్రవరంలో..


రుద్రవరం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు

రుద్రవరం: ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ విద్యార్థిని సంధ్యారాణి 1000/945, బైపీసీలో శరణ్య 931, లక్ష్మి ప్రసన్న 934, జయలీల 924, పావని 922 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. విద్యార్థిని సంధ్యారాణి కళాశాల టాపర్‌గా నిలిచారన్నారు.

బనగానపల్లె మండలంలో..


జి. వైష్ణవి


ఎన్ శ్రీదివ్య


షేక్ షాహినా

బనగానపల్లె: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ముగ్గురు బాలి కలు ప్రథమ ఇంటర్ ఫలితాల్లో నద్యాల జిల్లాలో టాపర్‌గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజిక సత్యప్రపూర్ణ శనివారం తెలిపారు. ఎంపీసీ గ్రూపుకు చెందిన జి. వైష్ణవి 470 మార్కులకు గాను 461 మార్కులు, బైపీసీకి చెందిన ఎన్ శ్రీదివ్య 440 మార్కులకు గాను 422 మార్కులు, అలాగే హెచ్‌ఈసీ గ్రూపునకు చెందిన షేక్ షాహినా 500 మార్కులకు గాను 480 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో 64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో డి.మాబున్నీ 952/1000మార్కులు, కీర్తన 929మార్కులు, బైపీసీలో ఉమా మేరీ 932, పీ.సురేఖ 886, సీఈసీలో ఎస్.సమీరా 795, ముస్కాన్ 787, హెఈసీలో మమత 856, షమీనా 821 మార్కులతో అత్యంత ప్రతిభ కనబరచినట్లు ఆమె తెలిపారు.

కస్తూర్బాస్కూల్‌లో..

బనగానపల్లె పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు మంచి ప్రతిభ చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునీత శనివారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బైసీపీలో కుళాయమ్మ 381 మార్కులు, సీ ప్రణీత 369 మార్కులతో, ఎంసీ. సబితా రాణి 380 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ చాటినట్లు తెలిపారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మధుమతి బైపీసీలో 904మార్కులు, సీ అనూరాధ 896 మార్కులతో అత్యంత ప్రతిభ చాటినట్లు తెలిపారు.

మోడల్ స్కూల్..

బనగానపల్లె పట్టణంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మి శనివారం తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 61 మందికి గాను 45 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రాఘవి 453 మార్కులతో టాపర్‌గా నిలిచిందన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 16 మందికి గాను 14 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మాధవ 957/1000 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాకులు అభినందించారు.

ఎస్ఎస్ఎస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలోని ఎస్ఎస్ఎస్ (శ్రీసాయిసిద్దార్ద) జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచినట్లు కళాశాల కరస్పాండెంట్ రామిరెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి శనివారం తెలిపారు. సీనియర్ ఎంపీసీలో జీభాస్కరాచారి 983, నూర్జహాన్ 971, సుహానాఫాతిమా 978, హిమని 971 , మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. అలాగే జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో చందన శ్రీ 444 , బైపీసీలో సమీరా 426, సీఈసీలో షాగుప్తా 468 , టౌన్ టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. వీరిని అధ్యాపక బృందం ఘనంగా సత్కరించించి అభినందించింది. తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఉయ్యాలవాడలో..


మధులత కస్తూర్బా


స్నేహలత ఆదర్శ కళాశాల

ఉయ్యాలవాడ: మండలంలో ఉన్న జూనియర్ కళాలల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనపరచారు. పుచ్చకాయపల్లెలోని కస్తూర్బా బాలికల కళాశాల విద్యార్థిని బి. మధులత సెకండియర్ ఫలితాల్లో 902 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆదర్శ కళాశాల ఎంపీసీ విద్యార్థిని స్నేహలత 447 మార్కులతో టాపర్‌గా నిలిచింది. కస్తూర్బా కళాశాల ఫస్ట్ ఇయర్‌లో 27 మందికి గాను 20మంది ఉత్తీర్ణత సాధించగా, సెకెండ్ ఇయర్‌లో 23 గాను 16 మంది ఉత్తీర్ణులైయ్యారు. ఆదర్శ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 41 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మంది, సెకెండ్ ఇయర్‌లో 19 గాను 16 మంది ఉత్తీర్ణత సాధించారు.

కోవెలకుంట్ల మండలంలో..



దీనాకుమారి, హర్షితభాయి అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల


మధుకావేరి ప్రభుత్వ కళాశాల


అఫ్రిన్ ప్రభుత్వ కళాశాల

కోవెలకుంట్ల: ఇంటర్మీడి యట్ ఫలితాల్లో కోవెలకుంట్ల లోని అంబేడ్కర్ గురుకుల కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. ప్రభుత్వ జూని యర్ కళాశాలలో సెకండియ ర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 51.6 శాతం ఉత్తీర్ణత చాటారు. మొదటిసంవత్సరంలో 244 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 126 మంది విద్యాథ్థులు పాసయ్యారు. రెండో సంవత్సరంలో 128 మందికి గాను 112 మంది విద్యార్థులు పాసయ్యారు. మొదటి సంవత్సరం ఎంపీసీ లక్ష్మినరహరి 451 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో అక్షయ 390 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మధుకావేరి 952/1000 మార్కులు సాధించారు. బైపీసీలో అఫ్రిన్‌బేగం 955 మార్కులు సాధించారు. అలాగే అంబేడ్కర్ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో సెకండియర్ ఎంపీసీలో దీనాకుమారి 959 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీలో హర్షితబాయి 970 మార్కులు సాధించారు.

కొలిమిగుండ్ల మండలంలో..


మనస్విని(ఎంపీసీ)


సుష్మిత(ఎంపీసీ)


నారాయణాచారి (ఎంపీసీ)


మౌనిక


డి. హుస్సేన్‌వలి

కొలిమిగుండ్ల : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ఆరుగురు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 900పైబడి మార్కులు సాధించారు. మండలంలో అత్యధిక మార్కులు మోడల్‌స్కూల్‌కు చెందిన మనశ్విని 963సాధించగా, సుష్మిత 929 మార్కులు సాధించింది. ఇక మోడల్‌స్కూల్‌కు చెందిన సీఈసీ విద్యార్థి హుస్సేన్ వలి 934 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వి.నారాయణాచారి, డి.మౌనిక 960 మార్కులు సాధించారు. మోడల్‌స్కూల్ ప్రథమ సంవత్సరం 45 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 24మంది (53శాతం)ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 46మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30మంది (65శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 84కు గాను 48మంది (57శాతం) ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం 34కు గాను 26మంది (76శాతం) ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో మొదటి సంవత్సరం 32శాతం, ద్వితీయ సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీసరోజ వెల్లడించారు.

శిరివెళ్ల మండలంలో..


ముబీనా


వెంకట వీరేంద్ర


కల్యాణి

శిరివెళ్ల: శిరివెళ్లలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంట ర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 45 మంది పరీక్షలు రాయగా 43 మంది ఉత్తీర్ణులై 96 ఉత్తీర్ణత శాతాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ ఇష్రత్ బేగం శనివారం తెలిపారు. ఎంపీసీ విభాగంలో ముబీనా 946 మార్కులు, హారిక 940 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో శైలజ 936 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 75 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 52 మంది ఉత్తీర్ణులై 70 ఉత్తీర్ణత శాతాన్ని సాధించారన్నారు. ఎంపీసీ విభాగంలో కల్పన 435 మార్కులు, హేమలత 430, బైపీసీ విభాగంలో శరణ్య 368 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. :

మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 89 మంది పరీక్షలు రాయగా 82 మంది ఉత్తీర్ణులై 92 ఉత్తీర్ణత శాతాన్ని సాధించారన్నారు. ఎంపీసీ విభాగంలో వెంకట వీరేంద్ర అనే విద్యార్థి 921 మార్కులు, బైపీసీ విభాగంలో లింగ విశ్వనాథ్ 774 మార్కులు, సీఈసీ విభాగంలో శిరీష 715, హెచ్‌ఈసీలో ఇంద్రాణి 740 మార్కులు, ఎంఎల్‌టీ విభాగంలో కల్యాణి 870 మార్కులు సాధించారన్నారు. ఇంటర ప్రథమ సంవ త్సరంలో 73 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54మంది ఉత్తీర్ణులై 74 ఉత్తీర్ణత శాతాన్ని సాధించారన్నా రు. ఎంఎల్‌టీ విభాగంలో నాగ మధువాణి, స్వర్ణ కుమారి మంచి మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

చాగలమర్రి మండలంలో..


చిన్నదస్తగిరమ్మ


రసూల్‌బీ


తేజశ్వర్

చాగలమర్రి: మండలంలోని కస్తూర్బా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చిన్న దస్తగిరమ్మ 951 మార్కులు, రసూల్‌బీ 947 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో రాణించారని కళాశాల ప్రిన్సిపాల్ సునిత తెలిపారు ద్వితీయ సంవత్సరంలో 24 మంది బాలికలకు 15 మంది ఉత్తీర్ణత సాధించారని, మొదటి సంవత్సరంలో 30 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో స్రవంతి, ఫరిదా, సున్ని అత్యధిక మార్కులు సాధించారని అన్నారు. వాసవీ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో తేజశ్వర్ 950, వైష్ణవి 943, బైపీసీలో నాగేశ్వరి 943, సఫియ 937, సీఈసీ విభాగంలో జావిన్ 891, సుబ్బమ్మ 841 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఓబులేసు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రమణ గుప్త, కార్యదర్శి పుల్లారెడ్డి, అధ్యాపకులు, కమిటీ సభ్యులు అభినందించారు.

ఆళ్లగడ్డ మండలంలో..


వెన్నెల(976)


జ్యోతి(985)


జి శివాణి(959)

ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభ్వు కళాశాలకు చెందిన విద్యార్థిని వెన్నెల ఇంటర్ పరీక్షా ఫలితా ల్లో 976 మార్కులు సాధించి నంద్యాల జిల్లా ప్రభుత్వ కళాశాల్లో టాపర్‌గా నిలిచింది. వెన్నెలను కళాశాల ప్రిన్సి పాల్ మల్లెశ్వరరెడ్డి, అధ్యాపకులు అభినందించారు. అలాగే ఆళ్లగడ్డలోని కేవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలకు చెందిన జ్యోతి 985 మార్కులు సాధించింది. అనంత జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని శివాణి 959 మార్కులు సాధించింది. ఇంటర్‌లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీసుధ' విజయభేరి


శైలజ (987)


సుష్మిత (986)


మోనా కౌసర్ (435)


సాయిభావన (434)


వై.రాహుల్ (466)


డి. ఆయేషా (465)


ఈక్షితారాయల్ (987)


లక్ష్మి అమృత రాయల్ (987)

డోన్ టౌన్: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీసుధ జూనియర్ కాలేజీకి చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విజయ కేతనం ఎగురవేసినట్లు కళాశాల డైరెక్టర్లు సుదర్శన్, సుధాకర్ గుప్త, సూర్యనారాయణ, శ్రీరాములు, కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ యోగానంద రెడ్డి తెలిపారు. సీనియర్ బైపీసీ విభాగం లో శైలజ 987/1000, సుశ్మిత 986 , వెంకట సుశ్మిత 983, యు. జుశాన 981 , కే.త్రిగుణ 978, పల్లవి 977, హసీనా 974, హుమేరా కౌసర్ 974, ఎం.రంజిత్ 973, సోఫియా భాను 973, మంజునాథ్ 972 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్.ఈక్షితారాయల్ 987, లక్ష్మి అమృత రాయల్ 987, ఏ.శంకర్ నారాయణ 985, ఎస్.ఫిర్దోస్ 983, కే.జ్ఞానేశ్వరి ఆచారి 983, కే.సుమలత 983, ఏ. నాగచరిత 982, పీవీ రవితేజ 982, కే.అనిల్ కుమార్ 980, జి.పవన్‌గౌడు 980, ఎం.జశ్వంత్ 980, ఐ.శశికాంత్ 979, ఎం.హరీష్ 978, రామ్‌చరణ్ నాయక్ 987, కే.కిషోర్ 976, టి.సాయి క్రిష్ణారెడ్డి 976, ప్రణయ్ కుమార్ 975, ఈ.అరవింద్ 975 మార్కులు సాదించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో వై.రాహుల్ 466/470, డి.ఆయేషా 465/470, డి.మస్తాన్‌వలి 464, నరేంద్ర.బి 464, మనిమేఘ శ్యాం 464, సాకేత్ జయరామిరెడ్డి 464, వి.సాహేష్ రెడ్డి 462, కే.హరిణి 462, ఎం.ప్రియాంక 462, ఎస్.శశికిరణ్ 462, గణేష్ కుమార్ 461, మోహిత్ నాయుడు 461, పి.స్వదీప 461, వై.మనోజ్ 461, డి.అశ్రఫ్ ఆలి 460, డి.భతుల్ 460, ఎం.జశ్మిత 460, వి.నందిని 460 మార్కులు సాదించారు. జూనియర్ బైపీసీ విభాగంలో మోనా కౌసర్ 435/440, సాయిభావన 434, ఫరా తబస్సుమ్ 430, ఎస్.వైష్ణవి 430 టి.అలేఖ్య 429, ఓం.సాయిదర్శిణి 429, రమీసాబీ 425, కే.సాయి మౌనిక 424, కే.దీప్తి 423, సుమశ్రీ బాయి 421, వి.రేణుక 420, ఎస్.జ్యోష్ణ 419, ఫర్జానా భేగం 417, కే.ఎం.షర్మిళ 416, విగ్నేశ్వర్ గౌడు 415, ఎస్.సిద్దిక్ 414, పి.ఆర్య 412, మాలిక్‌బాబు 411 మార్కులు సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పాఠశాల యజమాన్యం అభినందించారు.

సంక్షేమమే బీజేపీ లక్ష్యం

డోన్ రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని ఆ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి అన్నారు. శనివారం గౌచలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రాన్ని బీజేపీ నాయకులు సందర్శిం చారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంది స్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్మీ రామయ్య, మోక్ష, నాగార్జున పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతి ప్రదానం

ప్యాపిలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక కేజీబీవీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని శనివారం విద్యార్థినులకు వ్యా సరచన పోటీలు నిర్వహించారు. ఏకలవ్య సేవా సమితి ఆధ్వ ర్యంలో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన బాలికలకు సంఘం అధ్య క్షురాలు మనోరమ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి నాయకులు శేషాద్రి, శ్రీనివాసులు, శేఖర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

14న బండలాగుడు పోటీలు

రుద్రవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రుద్రవరం సమీపంలోని దొర్నీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఈ నెల 14న బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన ఎద్దులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగు, ఐదు బహుమతులు వరుసగా రూ.30 వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10 వేలు, రూ. ఐదు వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు మట్టల ఆదివారం

ఉయ్యాలవాడ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని చర్చిల్లో మట్టల ఆదివారపు పండుగ జరపనున్నట్లు ఉయ్యాలవాడ మండల పాస్టరేట్ చైర్మన్ జోషిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి మండలంలోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయన్నారు. ఈత మట్టలు చేత పట్టుకొని ప్రార్థనల్లో పాల్గొనాలని ఆయన చెప్పారు.